

18 వ వసంతంలోకి

సిటీ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





గురువారం 6 మార్చి 2025 పేజీలు 11


## నీట్ పరీక్ష కేంద్రాలను
# గుర్తించండి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మే,4వ తేదిన జరిగే నేషనల్ ఏలిజిబిలిటీ కమ్ ఏంట్రన్స్ టెస్ట్ (నీట్) యు.జి. పరీక్ష నిర్వహణకోసం హైదరాబాద్ జిల్లాలో పరీక్ష కేంద్రాలను గుర్తించి తగిన నివేదికను సమర్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మే,4వ జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నట్ యూ.జి.–2025 పరీక్ష నిర్వహణకోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ అర్హత పరీక్షకోసం పరీక్ష కేంద్రాలను జిల్లాలోగల కేంద్రీయ విద్యాలయాలు,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,రైల్వే స్కూల్స్,ఆర్మి స్కూల్స,ఇంజనీరింగ్ కళాశాలలు, సెంట్రల్ యూనివర్సిటీలు, సిబిఎస్ఈ పాఠశాలలు,

మిగతా 2లో

## హిందూ సమాజం
# ఏకం కావాలి



దుండిగల్ మేజర్ న్యూస్ : హిందూ దర్మంపై జరుగుతున్న దాడులు దుష్ట శక్తులను ఎదుర్కోవడానికి హిందూ సమాజం సంఘటితం కావాలని, భవిష్యత్తులో దేశాన్ని ధర్మాన్ని కాపాడే పార్టీలకే ఓట్లు వేయాలని వక్తలు పిలువునిచ్చారు. మంగళవారం రాత్రి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు డి అరవింద్, జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి, మంత్రి ముదువు యాదిరెడ్డిలు పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందూ దర్మం కోసం శివాజీ పోరాటం ఒక్కొక్క విదేశీ మొగలాయి ముష్కరుల తరిమి కొట్టి జయించిన కోటలను ప్రతిబా పటిమ శంబాజీ ప్రాణ త్యాగం ఊరికే పోకూడదు అంటే కులాలు పక్కన పెట్టి హిందూ ఓటర్లు చైతన్య కావాలని సూచించారు. శివాజీ అనే వ్యక్తి లేకుంటే ఈరోజు దేశం ఇంత ప్రశాంతంగా ఉండేది కాదని, హిందూ చైతన్యమే పరమావదిగా పనిచేయాలని యువతకు సూచించారు.

మిగతా 2లో

# మరిన్ని లింక్ రోడ్లు కావాలి

### చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌ను కోరిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృాఎద్ధి పనులపై చర్చించారు. ప్రజాహితం, ట్రాఫిక్ రహిత సమాజంకోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలనీ కోరారు. స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృాఎష్టికి ఎమ్మెల్యే గాంధీ తెచ్చారు.

మిగతా 2లో

# హెచ్ఎండిఏ ఎల్ఆర్ఎస్ 2020పై వర్క్‌షాప్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్
- బిఆర్‌కెఆర్ భవన్‌లో లైసెన్స్ టెక్నీషియన్స్ ఆర్కిటెక్టుకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి )హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఎల్ఆర్ఎస్ పై బుధవారం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధ్యక్షతన బూర్గుల రామకృాష్ణారావు కాన్ఫరెన్స్ హాల్లో లైసెన్స్ , టెక్నీషియన్స్ ఆర్కిటెక్కర్లతో 2020 ఎల్ఆర్ఎస్ పై వర్క్ షాప్ నిర్వహించింది. ఈ సమావేశానికి హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్లు ప్లానింగ్ ఆఫీసర్లు కూడా పాల్గొన్నారు. అదేవిధంగా కమిషనర్ ఎల్ఆర్ఎస్ పై 20ఫిబ్రవరి 2025 నా వెలువడిన గవర్నమెంట్ జీవో 28 ఎల్ఆర్ఎస్ పై ముఖ్యమైన విషయాలను ఆయన వివ రించారు. 25% రాయితీ: 31.03.2025 నాటికి రెగ్యులరైజేషన్ మరియు ప్రో-రేటా ఓపెన్ స్పేస్

మిగతా 2లో

# జలమండలి మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

## మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎండి అశోక్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా.. జలమండలి ఉద్యోగినులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి, జలమండలి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ ను.. ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం




11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరిగింది. ఇందులో 100 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యురాలు డా.ఎం. మాధవి, ఫైనాన్స్ సీజీఎం కేదారేశ్వరి, జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను గుర్తించండి

**మొదటి పేజీ తరువాయి :**
జవహర్ నవోదయ విద్యాలయాలు,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి,అందులో ఉన్నటువంటి మౌళిక వసతులు,చేపట్టవల్సిన చర్యలపై సత్వరమే నివేదికను అందించాలని తహసిల్దార్లను ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వహణకోసం పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమ నిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌళిక వసతులను గుర్తించి,తగిన ఆరా తీయాలన్నారు. జిల్లాలో సుమారు 35వేల మంది అభ్యర్థులుఉ పరీక్ష రాసే వీలు ఉన్నందున,పరీక్ష నిర్వహణ రోజున అభ్యర్థులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు,తాగునీరు, మూత్రశాలల,సి.సి. కెమెరాల పనితీరు, తరగతి గదులో లైటింగ్,ఫ్యాన్లు,భద్రత దృష్ట్యా ప్రహారీగోడ,విద్యుత్ సరఫరా తదితరాలవంటి సౌకర్యాలను పర్యవేక్షించి,డివిజన్ల వారిగా తహసిల్దార్లు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై నివేదికను అందిస్తే, నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గదిలో కేవలం 24 మంది అభ్యర్థులు పరీక్షను రాసేలా గదులు ఉండాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డి.ఐ.ఈ.ఒ. ఒడ్డెన్న, అదనపు డి.సి.పి. నర్సింహారావు, కంట్రోలర్ ఆఫ్ ఏగ్జామినేషన్ బి. శైలజ,ప్రిన్సిపాల్ కేంద్రీయ విద్యాలయాలు సవిత రాణి,రూపేందర్ సింగ్,సురేష్ కటోచ్, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాంతోపాటు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం : ఎమ్మెల్యే

గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే తన ధ్యేయమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలి



యజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజుల రామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జోంబీ రెడ్డి నటి దక్ష నాగర్కర్ కొత్త మెర్సీ ఫర్ అనిమల్స్ ప్రో-వేగన్ క్యాంపెయిన్




హైదరాబాద్, మేజర్ న్యూస్; మెర్సీ ఫర్ అనిమల్స్ ఇండియా ఫౌండేషన్ ప్రముఖ తెలుగు సినీ నటి మరియు మోడల్ దక్ష నాగర్కర్ నటించిన మొక్కల-ఆధారిత జీవనాన్ని ప్రోత్సహించే తమ కొత్త ప్రజా అవగాహన ప్రచారాన్ని ప్రారంభిం చింది. దక్ష హోరా హోరి, హుషారు, జోంబీ రెడ్డి వంటి చిత్రాలలో నటించారు. కారుణ్యంతో కూడిన, మొక్కల-ఆధారిత జీవనశైలిని అవలంబించవలసిందిగా వ్యక్తులకు అవగాహన కల్పించడం, ప్రేరేపించడం ఈ ప్రచారం లక్ష్యం. ప్రకటన ప్రచారాన్ని ఇక్కడ డౌన్లోడ్ చేసుకోవచ్చు. జంతువుల ఫ్యాక్టరీ ఫారమ్లలో కోడి పిల్లలు, ఆవులు, పందులు వంటి జంతువులు అపారమైన బాధను, హింసను అనుభవిస్తాయి అంటారు దక్ష నాగర్కర్. మొక్కల-ఆధారిత ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా మనకు మార్పు తీసుకురావడానికి ఒక ఎంపిక ఉంది. ఇంకా, ప్రతి ఒక్కరూ వేగన్ వంటకాల యొక్క రుచికరమైన, పౌష్టికమైన ప్రపంచాన్ని అన్వేషించమని నేను ప్రోత్సహిస్తున్నాను. అని అంటారు దక్ష. ఈ ప్రచారంలో, మొక్కల-ఆధారిత ఆహారం ద్వారా సాధించగల బలం, శక్తిని నొక్కి చెప్పే, పవర్డ్ బై వెజ్జీస్ అనే ట్యాగ్లైన్తో దక్ష నాగర్కర్ తన కండలు తిప్పే శక్తివంతమైన ప్రకటనను ప్రదర్శిస్తుంది. దానితో జతగా ఉన్న వీడియోలో, దక్ష మాంసం, పాల ఉత్పత్తులు, గుడ్డు పరిశ్రమలలో జంతువులు అనుభవించే బాధలను హైలైట్ చేస్తూ హృఎదయపూర్వక సందేశాన్ని అందిస్తు, ప్రేక్షకులను అన్ని జీవుల పట్ల కరుణ చూపాలని కోరుతుంది.ఈ ముఖ్యమైన ప్రచారంలో దక్ష నాగర్కర్తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అంటారు మెర్సీ ఫర్ అనిమల్స్ ఇండియా సిఇఒ నికుంజ్ శర్మ. జంతు సంరక్షణ పట్ల ఆమెకున్న మక్కువ మరియు ఆమె అభిమానుల సంఖ్య ద్వారా ఆమెకు ఉన్న పలుకుబడి అనేవి మరింత ఎక్కువమంది ప్రేక్షకులను చేరుకోవడానికి, సానుకూల మార్పును ప్రేరేపించడానికి మాకు సహాయపడుతుంది.మెర్సీ ఫర్ అనిమల్స్ ఇండియా అనేది మరింత దయతో కూడిన ఆహార వ్యవస్థను రూపొందించడానికి కట్టుబడి ఉంది.

# హిందూ సమాజం ఏకం కావాలి



**మొదటి పేజీ తరువాయి :** విగ్రహదాత కార్యక్రమ ఆర్గనైజర్లు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, ఎం అతీష్ బాబు, క్యాసారం రాజు క్యాసారం గణేష్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహా క్యాసారం మల్లేష్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృఎష్ణారెడ్డి, జిల్లా జిఎస్ లు విగ్నేష్, గిరివర్ధన్ రెడ్డి, ఏ మల్లేష్ యాదవ్, డి శ్యామ్ రావు, కార్పొరేటర్లు రావుల శేషగిరి రావు, భరతసింహారెడ్డి, విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి, గోనె మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా చారీ, ఏ శ్రీనివాస్ యాదవ్, మురళి, ఆకుల విజయ్, వెంకటేష్ నాయక్, భానుగౌడ్, శివ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ ఎల్ఆర్ఎస్ 2020పై వర్క్ షాప్

**మొదటి పేజీ తరువాయి :**
ఛార్జీలను చెల్లించే దరఖాస్తుదారులు ఈ ఛార్జీలపై 25% తగ్గింపును అందుకుంటారు. నిషేధిత భూములు, సరస్సులు నీటి వనరులలో లేదా ఎఫ్టిఎల్కి 200మీ లోపల రాని ప్లాట్ల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల కోసం, తాత్కాలిక ఎల్ఆర్ఎస్ ఫీజు నోటీసు స్వయంచాలకంగా రూపొందించబడుతుంది, దరఖాస్తుదారులు 31.03.2025లోపు చెల్లించినట్లయితే 25% రాయితీని పొందగలుగుతారు. ఎల్ ఆర్ ఎస్-2020 దరఖాస్తు తిరస్కరణకు గురైతే, చెల్లించిన మొత్తం 90% రీఫండ్ చేయబడుతుంది, అదే సమయంలో ప్రాసెసింగ్ ఛార్జీల కోసం 10% మినహాయించబడుతుంది. నీటి వనరులు/సరస్సుల నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న ప్లాట్ల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ ద్వారా ప్రాసెస్ చేయబడతాయి. 26.08.2020లోపు రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కనీసం 10% ప్లాట్లను విక్రయించినట్లయితే, అనధికార లేఅవుట్లలో నమోదుకాని ప్లాట్ల రిజిస్ట్రేషన్ను అనుమతిస్తూ ప్రభుత్వం సవరణను జారీ చేసింది. యజమానులు ఎల్ఆర్ఎస్-2020 కింద దరఖాస్తు చేసుకున్నారా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఇది వర్తిస్తుంది. సమావేశంలో పాల్గొన్న వారు అడిగిన ప్రశ్నలకు మెట్రోపాలిటన్ కమిషనర్ సమాధానం ఇచ్చారు. () ఆర్కిటెక్లకు, ప్రభుత్వము కల్పించిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు దారులకు తెలియజేయాలని ఆయన కోరారు. అనంతరం , సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ () ప్రతినిధులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సాఫ్ట్వేర్ ప్రక్రియను సమగ్రంగా వివరించారు. ఎల్ఆర్ఎస్ పై సందేహాల కోసం, హెచ్ఎండిఏ లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కాల్ సెంటర్ నంబర్కు 1800 599 8838 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు.

# మరిన్ని లింక్ రోడ్లు కావాలి

**మొదటి పేజీ తరువాయి :**
1. జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ ,ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు2. శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్పూర్ వరకు రోడ్డు నిర్మాణం పనుల ఆలస్యంపై, మురళీధర్ సొసైటీ రోడ్డు, కొత్త రోడ్ల ప్రతిపాదనలు,అపర్ణ నుంచి గంగారాం వరకు రోడ్డు ఏర్పాటు 3. హెచ్ఎం టి స్వర్ణపురి నుండి పీజేఆర్ ఎన్క్లేవ్ వరకు లింక్ రోడ్డు 4. నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు5. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు. 6. ముంబాయి జాతీయ రహదారి పై హోమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. 7.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్ లింక్ రోడ్డును ఏర్పాటు చేయాలనీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గాంధీ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీసీపీ శ్రీనివాస్ వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఉన్నారు.

# అరణ్య భవన్‌లో డి.ఎఫ్.ఓను కలిసి రిజిస్ట్రేషన్‌ల సమస్యను వివరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

- 201/1 సర్వే నెంబర్ అటవీ భూమి కాదు
- రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణకు ఆదేశాలు ఇవ్వండని ఎమ్మెల్యే వినతి
- రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణకు లెటర్ అందజేస్తానని హామీ ఇచ్చిన డి.ఎఫ్.ఓ
- కొద్ది రోజుల్లోనే సమస్య పరిష్కారం అవుతుంది ఆందోళన పడవద్దు : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగత కొన్ని రోజులుగా సమాజిక మాధ్యమాలలో ప్రచారం అవుతున్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ కలాన్ 201/1 సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని గుర్రంగూడ పారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్‌ఆర్‌ఓ ) నుంచి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపి వేశారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత ఫారెస్ట్ అధికారులు డిఎఫ్ఒ సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ చేసి ఇట్టి ల్యాండ్ స్వరూపాన్ని వివరించి ఇది అటవీ భూమి కాదని, గతంలో హుడా లే అవుట్ కోసం 77 ఎకరాల ఫారెస్ట్ ఎన్.ఓ.సి కూడా ఇవ్వడం జరిగిందని, 118 జి.ఓ కింద ఇట్టి కాలనీల వాసులకు కన్వీయన్స్ డీడ్ లు కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణ కోసం డిఎఫ్ఓ కు అడ్రస్ చేస్తు ఒక లెటర్‌ను కూడా కాలనీ వాసులతో పంపుతున్నట్లు ఎమ్మెల్యే డిఎఫ్ఓ సుధాకర్‌రెడ్డికి తెలియజేశారు. దానిలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులను తీసుకొని సైఫాబాద్‌లోని అరణ్య భవన్‌లో డిఎఫ్ఓ సుధాకర్‌రెడ్డిని కలిసి వారికి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రతను గుర్తించిన డిఎఫ్ఓ సానుకూలంగా స్పందించి రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణకు తాను ఇంకొక లెటర్‌ను ఎఫ్‌ఆర్‌ఓ, వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్‌కు రాస్తానని కొద్ది రోజుల్లో సమస్య పరిష్కారిస్తానని ఎమ్మెల్యే, కాలనీవాసులకు హిమీ ఇచ్చారు. కాలనీల వాసులు ఎవరు కూడా ఆంధోలన పడాల్సిన అవసరం లేదని 201/1 సర్వే నెంబర్లలోని బిఎన్‌రెడ్డినగర్,ఎస్‌కెడినగర్, శ్రీరామ్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ -3 కాలనీలకు ఈ యొక్క కోర్ట్ కేసు వర్తించదని, కేవలం 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ పైనే ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో కేసు వేశారని, కేసు వేయడం వలన సంబంధిత ఫారెస్ట్ అధికారులు అట్టి ల్యాండ్ అన్యాక్రాంతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఫారెస్ట్ అధికారులు 201/1 రిజిస్ట్రేషన్ చేయకూడదని సబ్ రిజిస్ట్రార్ లేఖ రాయడం వల్ల రిజిస్ట్రేషన్స్ ఆపడం జరిగిందని కొద్ది రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే కాలనీ వాసులకు తెలిపారు. 118 జి.ఓకు సంబంది ఎలాంటి పుకార్లను కాలనీల వాసులు నమ్మవద్దని తెలిపారు. ఈ విషయంలో అవగాహన లేని వారు కూడా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కన్వీనెన్స్ డీడ్ ఇప్పించే బాధ్యత తనదే అని ఎమ్మెల్యే దేవిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అద్యక్షులు పురుషోత్తంరెడ్డి, సెక్రటరీ ధన్‌రాజ్, ఎస్‌కెడినగర్ కాలనీ గౌరవాధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటెద్దు పోకడలో చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్

-తీరు మారకుంటే బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదు

-ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపా పెట్ డివిజన్ పరిధిలో చంపాపెట్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ బొమ్మ వరకు యు జి డి నిర్మాణం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డీ సుధీర్ రెడ్డి కృషితో శాంక్షన్ అయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఎల్బీనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్ తెలిపారు. అట్టి యు జి డి నూతన నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కి తెలియజేయకుండా అన్నిటికీ నేనే అన్నట్టు గా ఒంటెద్దు పోకడ తో కొత్త పనులకు శంకుస్థాపన చేయడం సిగ్గు చేటన్నారు. గతంలో కూడా ఇలాంటివే చేస్తే ప్రెస్ మీట్ ద్వారా కూడా హెచ్చరించడంజరిగిందన్నారు. అయినా అతనిలో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిలో మార్పూ రాకపోతే చూస్తూ ఊరుకోమని, అడుగడుగునా అడ్డుకోవడం జరుగుతుందని చంపపెట్ చౌరస్తాలోని అంబేత్కర్ విగ్రహం వద్ద కార్పొరేటర్ తీరును వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం లో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డివిజన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి,ఉమా మహేశ్వర్, బొంబాయి,కొత్త పేట ప్రభాకర్, నందు , తిరుపతి రెడ్డి, మల్లేశ్ గౌడ్, మేక సురేందర్ రెడ్డి,టవర్ శీను, శివ గౌడ్, జగదీష్ గౌడ్, చందు యాదవ్, కొండ యాదగిరి, వసంత్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అహిల్యాబాయ్ హోల్కర్‌కు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజమాత అహిల్యాబాయ్ హోల్కర్ 300 వ జయంతి సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. (ఏ బి ఆర్ ఎస్ ఎం) అఖిల భారత రాష్ట్రయ శైక్షిక్ మహాసంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ బాబు, ప్రొఫెసర్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, అధ్యాపకులు మల్లేశం, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, నాగరాజు, యాదయ్య, వెంకటేశ్వర్లు, యాదగిరి రెడ్డి, దుర్గాప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం ఎస్సి ఎస్టీ, బీసీ, పేదలకు శాపం



**డాక్టర్. పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు**

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : కేంద్రంలోని మోడీ నెత్రుత్వంలోని బీజేపీ, ఆర్ ఎస్ ఎస్. మొదటి నుండి విద్య, ఉద్యోగాలను ఎస్సి, ఎస్టీ, బీసీ, ఆదివాసీ గిరిజన పేదలకు దూరం చేయాలనే కుట్ర లో భాగంగానే, నూతన విద్యా విధానమని మాలమహానాడుజాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఏం.ఇ.డి, బి.ఇ. డి. పేద విద్యార్థులు చదవడానికి, సంభందం లేని, ఆచరణ సాధ్యం కానీ నిభందనలు కాషాయ బిజెపి తీసుకోచ్చిందని మండి పడ్డారు. యూజీసీ సైతం వాళ్ళ చేతుల్లో కీలు బొమ్మగా మారి, పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ విమర్శించారు. స్వల్ప కాలం అయిన 20 సంవత్సరాలనుండి పేదలు, ఉన్నత విద్య ను అందుకుంటున్న తరుణంలో, అణగారిన ప్రజలను శాశ్వతంగా విద్యకు దూరం చేయడం బీజేపీ లక్ష్యం అని శ్రీకృష్ణ ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ లో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులు బయట కు రావాలని విజ్ఞప్తి చేస్తున్నామని పబ్బతి కోరారు.

## ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రతిరోజు రెండు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. మార్చి నెలలో ఎండలు విపరీతంగా ఉన్నందున సిబ్బంది ఆరోగ్యాన్ని దృాఎష్టిలో పెట్టుకొని ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సీపీకి ప్రత్యేక కృాతజ్ఞతలు తెలిపారు.

## భారత మార్కెట్‌లోకి షార్ప్ కొత్త ఏసీలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జపాన్‌కు చెందిన షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఎయిర్ కండిషనింగ్ రంగంలో కొత్త సాంకేతికతను ప్రవేశపెట్టింది. రీర్యూ, సీర్యో మరియు ప్లాస్మా చిల్ అనే మూడు మోడళ్లతో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ అధునాతన ఎయిర్ కండిషనర్లు అపూర్వమైన శీతలీకరణ సామర్థ్యం, శక్తి సామర్థ్యం మరియు వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి.

కొత్తగా విడుదలైన ఏసీలు 7-రకాల ఫిల్టరేషన్, 7-ఇన్-1 కన్వర్టిబుల్ ఫంక్షనాలిటీ, %అ-ఖీజుజుూ% సెన్సార్, స్వీయ-నిర్ధారణ మరియు స్వీయ-శుద్ధీకరణ వంటి ఆధునిక సాంకేతికతలను కలిగి ఉన్నాయి. భారతదేశం షార్ప్‌కు కీలకమైన మార్కెట్‌గా మారిందని, ఇక్కడ తమ స్థిరమైన ఉనికిని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ ఒసాము నరిటా తెలిపారు.

భారత మార్కెట్లో షార్ప్ ఎయిర్ కండిషనర్లను మళ్లీ ప్రవేశపెట్టడం వినియోగదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో ఒక ముఖ్యమైన ముందడుగని షార్ప్ ఉపకరణాల విభాగం ఉపాధ్యక్షుడు మిమోహ్ జైన్ తెలిపారు. అధునాతన సాంకేతికతతో భారత మార్కెట్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, త్వరలో తమ ప్రత్యేకమైన ప్లాస్మాక్లస్టర్ టెక్నాలజీని షార్ప్ ఎయిర్ కండిషనర్లలో అందుబాటులోకి తీసుకురావనున్నట్లు వెల్లడించారు. ఇది గాలిని స్వచ్ఛంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో సహాయపడుతుందని వివరించారు.

IN THE COURT OF HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE CUM III ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: MALKAJGIRI

OS.NO. 177 OF 2025

BETWEEN:

1. Smt.IndumathiChavan W/o Late ShankerLalChavan R/o H.no:1-1-308/1/2P, Sreeram Avenue, Kapra,Medchal-Malkajgiri Dist-500062. 2. Smt.GatadiGunduVidyabai W/o Ganga Mohan R/o H.no:1-3-64/6/1, Zirayath Nagar, Armoor,Nizamabad Dist-503224. 3. Smt.VimalRavindraPawar, W/o RavinderPrabhakarRaoPawar, R/o H.no: 10-01.517, Adhishakti, Plot No-49,60,Get no 15,Asarjan Road,Nanded, Maharastra-431603. 4. Smt. DamamGayatri, W/o Damam GovindRaju, R/o H.no: 1-9-252/10/G, EastParsigutta, Ramnagar, Hyderabad, 500020. 5.Smt.Rathan Geetha, W/o Ratha Vijay, Age: 44yrs, Rajaram Nagar, Armoor Nizambad-503224. 6. Vishal chavan, S/o Late ShankerLalChavan, R/o H.no:1-1-308/1/2P, Sreeram Avenue, Kapra, Medchal-Malkajgiri Dist-500062. 7. Smt. Subasini Chavan, W/o Late VikasChavan, R/o H.no:1-1-308/1/2P, Sriram Avenue, Kapra,Medchal-Malkajgiri Dist-500062. 8 Kum. SnehaChavan, D/o Late Vikas Chavan, sRep.by natural mother Smt. Subasini Chavan, 9) Kum. Swathi Chavan, D/o Late VikasChavan, Rep.by natural mother Smt .Subasini Chavan. 10) Kum.SruthiChavan, D/o Late VikasChavan Rep.by its natural mother Smt. Subasini Chavan, All 8,9,10 R/o H.no:1-1-308/1/2P, Sriram Avenue, Kapra,Medchal-Malkajgiri Dist-500062. ...Plaintiff no.1 to 10.

AND

1. The Tahasildar, Kapra, Medchal-Malkajgiri.
2. All Concerned ..... Defendants.

NOTICE

Please take notice that, the Plaintiffs herein has filed the above Legal Heir suit to declare that the Plaintiff no.1 to 6 are the legal heirs successors/Legal heirs of Late.Late ShankerLalChavanand the Plaintiff no.7to 10 are the wife and children of Late.VikasChavanthe above suit is posted to 19.03.2025 any person/persons having any objection or claim in respect of declaration of the Plaintiffs are legal successors/legal heirs of Late.ShankerLalChavan and Late.VikasChavan may approach the Hon'ble court in person or through Advocate on the said date at 10.30 AM failing which the suit will be decided treating as no objection by any person/persons.

(BY ORDER OF THE COURT)
(S.SHANTHI KUMAR GOUD), ADVOCATE
H.NO.12-1-1/A/37, Indira Nagar "A" Colony, Lalapet, Sec-bad-500017.
Mobile: 9963248560.

# పౌష్టిక ఆహారంతో క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు

- ప్రఖ్యాత పోషకాహార నిపుణురాలు డా. అంజలీ దేవీ
- ఫిట్ ఇండియాలో భాగంగా అంబేద్కర్ వర్సిటీలో పోషకాహార అలవాట్లపై అవగాహన






హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మంచి పోషకాహారం తీసుకోవడంతో శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్స్, విటమిన్లు, ఖనిజాలు, లవణాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటే 60 శాతం క్యాన్సర్స్ రాకుండా అడ్డుకోవచ్చని పోషకాహార నిపుణురాలు డా.సి.అంజలీ దేవి పేర్కొన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు – క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మహిళల క్రీడా వారోత్సవ సందర్భంగా ఈ డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పోషకాహారంమే ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోషకాహార నిపుణురాలు డా.సి. అంజలీ దేవి పాల్గొని ఆరోగ్యకరమైన పోషకాహారం వినియోగంపై ఉపన్యాసం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మహిళలు శారీరకంగా,మానసికంగా ధృఎడం గా ఉంటారని, దీనిపైన ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో యూజీసీ డెబ్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళల కోసం క్రీడా వారంలో భాగంగా విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, మహిళా విద్యార్థులకు స్వీయ రక్షణ, మార్షల్ ఆర్ట్స్; మానసిక ఆరోగ్యం; యోగా తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు, చివరి రోజున మహిళా ఉద్యోగులు, మహిళా విద్యార్థులు పింక్ సైక్లోథాన్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమం లో విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె. శ్రీదేవి, డా. ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టు కాలనీలో ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హై కోర్టు కాలనీలోని శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఈస్ట్ కాలనీల జెఎసి నాయకులు దీపావళి శ్రావణ్‌కుమార్, గుత్తా లక్ష్మారెడ్డి, బాదం శ్రీనివాస్, కృష్ణారెడ్డి, దేవాలయ కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు బాదం శ్రీనివాస్, అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సత్యనారాయణమూర్తి, మురళీకృష్ణ, రాజు, సూర్యప్రకాష్, మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్ బ్రదర్స్ వారి 13వ షోరూమ్ అత్తాపూర్‌లో శుభారంభం

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : కుటుంబసమేతంగా షాపింగ్ చేయదగిన అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటైన ఆర్.ఎస్. బ్రదర్స్ వారు, అత్తాపూర్లో తమ 13వ షోరూమ్ను ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా ప్రకటిస్తున్నారు. వర్తక, వాణిజ్యాలలో సుదూర దృష్టి కలిగిన శ్రీ పి.వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్.రాజమౌళి, శ్రీ టి.ప్రసాద రావు మరియు దివంగత పి.సత్యనారాయణ గార్లు ఆర్.ఎస్. బ్రదర్స్ను స్థాపించి, సంప్రదాయాన్ని ఆధునిక ఫ్యాషన్తో మిళితం చేస్తూ సంవత్సరాలుగా పేరొంది నిలిచారు. హైదరాబాద్ వాసులందరికీ అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందించే ఈ బ్రాండ్ ప్రయాణంలో ఈ తాజా విస్తరణ మరో మైలురాయిని సూచిస్తుంది. ప్రముఖ తెలుగు సినీనటి కుమారి నిధి అగర్వాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఆర్.ఎస్. బ్రదర్స్ వారి నాణ్యత మరియు వైవిధ్యాన్ని ప్రశంసించారు. ఆమె మాట్లాడుతూ, "ఆర్.ఎస్. బ్రదర్స్ ఎల్లప్పుడూ ఫ్యాషన్లో విశ్వసనీయత కలిగి, అత్యుత్తమ ధరలకు వైవిధ్యభరిత మైన వస్త్రాలను అందిస్తోంది. దానికి చాలా సంతోషిస్తున్నాను మరియు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా వివాహ వేడుకలు మరియు రంజాన్ కలెక్షన్లపై ఆకర్షణీయమైన ప్రారంభ ఆఫర్లను కోల్పోకండి!" అని వినియోగదారులను కోరారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రాజమౌళి, శ్రీ టి.ప్రసాదరావు గార్లు తమ బ్రాండ్ భవిష్యత్తు మార్గదర్శకత్వాన్ని, అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను నొక్కి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ షాపింగ్ మాల్గా, వారు తమ ఉనికి పట్ల ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు మరియు సంస్థ మరింత విస్తరణకు వారి ప్రణాళికలను వెల్లడించారు. నూతనంగా ప్రారంభించిన అత్తాపూర్ షోరూమ్లో పురుషులు, మహిళలు మరియు పిల్లల దుస్తులలో 4 లక్షలకు పైగా విస్తృతమైన కలెక్షన్లను అందిస్తోంది మరియు ధరలు కేవలం రూ.150 నుండి ప్రారంభమవుతాయి. అంతర్జాతీయ ఫ్యాషన్లను సరసమైన ధరలకు అందించే ఈ షోరూమ్లో కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, డ్రెస్ మెటీరియల్, వెస్ట్రన్ దుస్తులు, బ్రాండెడ్ పురుషుల దుస్తులు, ఎత్నిక్ / సాంప్రదాయ దుస్తులు మరియు పిల్లల దుస్తులు లభ్యమవుతాయి.డైరెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "శ్రేష్టమైన కంచి పట్టుచీరలతో గల అద్భుతమైన వివాహ కలెక్షన్లను ఉత్తమ ధరలకు అందిస్తున్నామని వివరించారు. రాబోయే వివాహ సీజన్ కోసం ప్రీమియం బ్రైడల్ వేర్, డిజైనర్ ఎసెంబుల్స్ మరియు సొగసైన ఎత్నిక్ వేరు అందించడంలో ఆర్.ఎస్. బ్రదర్స్ వారి నిబద్ధతను చాటిచెప్పారు.భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన హై-ఫ్యాన్సీ చీరల కలెక్షన్లను, అలాగే అందరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన పురుషుల దుస్తుల బ్రాండ్లను షోరూమ్ జాగ్రత్తగా రూపొందించిందని డైరెక్టర్ శ్రీ ఎస్. రాజమౌళి తెలిపారు. రంజాన్ సీజన్ కోసం పండుగ దుస్తులు, ఫ్యూజన్ ఫ్యాషన్ మరియు సాంప్రదాయ / ఎత్నిక్ దుస్తులలో కొత్త మోడళ్ళను కూడా ఆయన పరిచయం చేశారు.మరో డైరెక్టర్ శ్రీ టి.ప్రసాదరావు, ప్రతి ఇంటిలో జరిగే వేడుకలకు ఆర్.ఎస్. బ్రదర్స్ ఇష్టమైన బ్రాండ్గా మార్చిన తమ కస్టమర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యత, వైవిధ్యం మరియు విలువలను నిరంతరం అందించడం ద్వారా వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టడానికి తమ బృందం అంకితభావంతో ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఫ్యాషన్, సంప్రదాయం మరియు విభిన్న శైలితో కూడిన ప్రపంచానికి అత్తాపూర్ షోరూమ్లోకి అడుగుపెట్టండి. మీరు వివాహానికి సిద్ధమవుతున్నా, రంజాన్ జరుపుకుంటున్నా – ఉత్తేజకరమైన ఆఫర్లు, ప్రీమియం కలెక్షన్లు మరియు సాటిలేని ధరలతో మరపురాని షాపింగ్ అనుభవాన్ని ఆర్.ఎస్. బ్రదర్స్ వారు మీకు హామీ ఇస్తున్నారు. అత్తాపూర్ షోరూమ్ను సందర్శించి... అద్భుతమైన చీరలు, పండుగ మరియు డిజైనర్ దుస్తులను ఈ వివాహ మరియు రంజాన్ వేళ సరికొత్త కలెక్షన్లతో సాటిలేని ధరలకే సొంతం చేసుకోమని ఆర్.ఎస్. బ్రదర్స్ బృందం వారు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నారు.







## చందానగర్ సర్కిల్ యూసీడీ కంప్యూటర్ ఆపరేటర్ తీగల శ్రీహరి ఆకస్మిక మరణం

నివాళులు అర్పించిన డీసీ మోహన్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో యుసిడి విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న తీగల శ్రీహరి ఆకస్మిక మృతి చెందారు. ఈ మేరకు ఆయన మృతి పట్ల సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, యుసిడిపిఓ ఉషారాణి, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో శ్రీహరి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు.



## రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయండి

ప్రాజెక్టు సీఈ భాస్కర్ రెడ్డిని కోరిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసీ సీఈని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరారు.బుధవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసీ సీఈ భాస్కర్ రెడ్డి ని ఎమ్మెల్యే గాంధీ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని,నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని, గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని, బక్షి కుంట చెరువు అలుగు నుండి భవాని పురం వరకు నాల పనులు చేపట్టాలని, కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీఈ భాస్కర్ రెడ్డి వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బీజేపే బలోపేతం కోసం :



ఇటీవలి నూతనంగా ఎన్నికైన సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు జి.భరత్ గౌడ్ గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని ,సికింద్రబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ .వినయ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్ తో పాటు సీనియర్ బీజేపీ నాయకులను బుధవారం గాంధీనగర్ డివిజన్ లో కలిసి పార్టీ కార్యకలాపాలపై చర్చించారు.పార్ట్ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు రత్న సాయి చంద్,టీ.గోపాల్ శ్రీకాంత్,రాజు, పి.నర్సింగ్ రావు, డి.ఎస్.రెడ్డి,పాల శ్రీను,నర్సింహ,సాయి కుమార్,ఆనంద్ రావు,వి.సాయి కుమార్,హర్షవర్ధన్ యాదవ్,మనీష్, ఉనీత్,సాయి. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# త్వరలో...రూ 1 కోటి వ్యయంతో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు పనులు ప్రారంభం

▶▶ ఇక గౌతంనగర్ డివిజన్ లో విద్యుత్ సమస్యలు శాశ్వతంగా దూరం

▶▶ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవ, కృషి అభినందనీయం : కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్


విద్యుత్ ఏడిఈ చంద్రశేఖర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ లోని విద్యుత్ సమస్యలు శాశ్వత పరిష్కారానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ, కృషి నిజంగా అభినందనీయమని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. రూ 1 కోటి అంచనా వ్యయంతో గౌతంనగర్ డివిజన్ లోని పలు కాలనీలలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ , విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయబోతున్నామని ఆమె తెలిపారు. మ సంబంధిత వివరాలను బుధవారం ఆమె వెల్లడించారు. గౌతంనగర్ డివిజన్ పరిధి లోని చలపతి రెసిడెన్సీ దగ్గర 100 కె.వి.ఎ, 160 కె.వి.ఎ, గోపాల్ నగర్ గణేష్ టెంపుల్ దగ్గర 100 కె.వి.ఎ,అన్నపూర్ణ హౌసింగ్ సొసైటీ దగ్గర,100 కె.వి.ఎ, మీర్జాల్‌గూడ 100 కె.వి.ఎ,ఎం.కె.నగర్ బ్యాంక్ కాలనీ 100 కె.వి.ఎ, 160 కె.విఏ, వాణి నగర్ లో 160 కె.వి.ఎ,భవానీ నగర్ ఇంప్లెంట్ దగ్గర 160 కె.వి.ఎ,పంప్ హౌస్ దగ్గర, మీర్జాల్‌గూడ 160 కె.వి.ఎ,చర్చి డీటీ ఆర్, దయానంద్ నగర్ 160 కె.వి.ఎ, సాయి రెసిడెన్సీ దగ్గర, రాజా నగర్ కల్వర్ట్ %××%, రాజా నగర్, రాజా శ్రీనివాస నగర్, తూర్పు ఐఎన్ నగర్,జ్యోతి నగర్ లలో 160 కె.వి.ఎ,100 కె.వి.ఎ, 100 కె.వి.ఎ, గోపాల్ నగర్ కాలనీ డీటీఆర్ ఛార్జ్ చేయబడిన 100 కె.వి.ఎ, గౌతంనగర్ పోచ మ్మ ఆలయం, మల్లికార్జున నగర్ లలో 160 కె.వి.ఎ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ వివరించారు. ఈ పనులకు రూ 1 కోటి

నిధులు మంజూరైనాయని, త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ , విద్యుత్ స్తంభాలు, విద్యుత్ మరమ్మతుల కోసం సుమారు కోటి రూపాయలు మంజూరు చేసినందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ ఏడిఈ చంద్రశేఖర్ లకు ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హస్తినాపురం డివిజన్ అభివృద్ధే నా లక్ష్యం

**అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మేయర్**

**విజయలక్ష్మిని కలిసిన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మితో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు బుధవారం భేటీ అయ్యారు. ప్రధానంగా డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడే కాలనీలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే జిహెచ్ఎంసి ప్రభుత్వ సమన్వయ సహకారంతో డివిజన్లో దాదాపు అత్యధిక నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. హస్తినాపూర్ డివిజన్ అభివృద్ధి తన లక్ష్యమని కార్పొరేటర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి సమస్యను తాను తెలుసుకొని అన్నిటికి నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మేయర్ విజయలక్ష్మి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# దశాబ్దాల కాలంగా విద్యా, వైద్యం, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు అన్యాయం

▶▶ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల పేరుతో బిసిల నోట్లో మట్టి కొట్టిన బిజెపి ▶▶ మతాల పేరుతో బిసి యువతను పిచ్చోళ్లను చేస్తున్న బా.జ.పా

▶▶ బిసిలు చైతన్యం దిశగా పయనించాలి ▶▶ డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః రిజర్వేషన్లు అంటే అదనపు అవకాశం. ఈ దేశంలో పుట్టి పెరిగి జీవిస్తున్న ఏ జాతులైనా బిసి, ఎస్సీ, ఎస్టీలు అన్ని రంగాలలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చారిత్రకంగా అణచివేతకు గురైన జాతులు ఉన్నత వర్గాల జాతులతో పోటీ పడలేవు కాబట్టి అణిచి వేతకు గురైన ఏ వర్గం వారికైనా రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ 1932లో రౌండ్ టేబుల్ సమావేశంలో చెప్పారని డి.సి.సి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్ గుర్తు చేశారు. . ఆనాటి అంబేద్కర్ చెప్పిన దానికి భిన్నంగా నేడు పాలకవర్గాలు బిసిలకు ఏదో రకంగా అన్యాయం చేస్తు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. ఉన్నత వర్గాల వారితో సమానంగా ఆర్టికల్ (15, 16) చదువుల్లో, ఉపాధి అవకాశాల్లో ఉద్యోగ, పారిశ్రామిక రంగాలలో సమానమైన వాతావరణం వచ్చేంత వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగాలని స్వతంత్రం రాక ముందుకు అంబేద్కర్ చెప్పిన విషయం అని ఆయన గుర్తు చేశారు. కానీ దశాబ్దాల కాలంగా ఇప్పటికీ విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆయన వాపోయారు. బిజెపి ప్రభుత్వం 124 వ రాజ్యాంగ సవరణ ద్వారా 6 శాతం నుండి 7 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి పది శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు పార్లమెంట్ సాక్షిగా తెచ్చి బిసిల నోట్ల మట్టి కొట్టిందని వెంకటేష్‌గౌడ్ ఆరోపించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు అర్హులు ఎవరంటే సంవత్సరాదాయం 8 లక్షలు ఉండడం అదే బిసి కైతే సంవత్సరం ఆదాయం 2.40 (రెండు లక్షల నలభై) వేల కంటే ఎక్కువ సంపాధించిన బిసిలు ధనవంతులని బిజెపి ప్రభుత్వం చట్టం చేసి ఈ అన్యాయాన్ని తెలియకుండానే బిసిలను అయోధ్య రామ మందిరం, మతాల చుట్టూ రాజకీయాలను చేస్తు మెజార్టీ మెజార్టీ బిసిలను యువతను పిచ్చోళ్లను చేస్తుందన్నారు. ధనవంతపు అగ్రవర్ణాలు అన్ని పార్టీలలోని పాలకులు ప్రైవేట్ విద్యను ప్రైవేటీకరణను ప్రోత్సహించడానికి కారణం ప్రైవేట్ సెక్టార్‌లో రిజర్వేషన్లు రావు కాబట్టి విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకపోవడానికి కారణం అన్ని పార్టీలలో అగ్రవర్ణాలు ఉండడం మూలంగానే పేద వర్గాలకు అన్ని రంగాలలో అవమానం జరుగుతుందని బొంగు వెంకటేష్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# దోనేటిని పరామర్శించిన నేతలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ కు చెందిన బీజేపీ యువ నాయకుడు దోనేటి సత్యంను పరామర్శించారు మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పుట్ట మధు ఇటీవలే అనారోగ్యానికి గురైన వైద్య చికిత్స తీసుకొని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ జవహర్ నగర్ లో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు, ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి సత్యం ను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అరా తీశారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట ముషీరాబాద్ బీ ఆర్ ఎస్ నేత ముచ్చకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, పద్మ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్‌కు టి.ఎన్.జి.ఓ**

**వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల రాష్ట్ర ఫోరం శుభాకాంక్షలు**

## శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవ్యవసాయ మార్కెంటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఛార్జీ తీసుకున్న సురేంద్రమోహ న్ ఐ.ఎ.ఎస్ ను టి.ఎన్.జి.ఓ వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల ఫోరం కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. డైరెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టి.ఎన్.జి.ఓ వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు చిలక నర్సింహ్మారెడ్డి, కార్యదర్శి ముక్రం, సహాధ్యక్షులు ఇ. వెంకటేశం, సెంట్రల్ ఇ.సి మెంబర్స్ సంతోష్, హైద్రాబాద్ ఎస్.జి.ఎస్ దామోదర్, హోలియా ఎస్‌పిఎల్ జి.ఎస్ వెంకట్‌రెడ్డి, ఆమనగల్లు కార్యదర్శి అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం గెలిచింది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదమే గెలిచిందని బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో.. బీసీ వాదం పోటీపడిందని తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం లో బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో జరిగిన తెలంగాణ బిసి ఇంటలెక్చువల్ ఫోరం సమావేశంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం పై తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక గ్రాడ్యుయేట్స్ స్థానంలో పోటీ చేస్తే , బీఆర్ఎస్ మూడు స్థానాల్లో పోటీ చేయలేదని అన్నారు. బీసీ వాదం బిజెపి కి వెన్నులో వణుకు పుట్టించిందని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిచే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. పూల రవీందర్ ,సుందర్ రాజ్ యాదవ్ 25 శాతం ఓట్లను మొదటి ప్రాధాన్యత కోట్లలోనే సాధించారన్నారు. బీసీ అభ్యర్థి మల్కా కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచి తన సత్తా నిరూపించాడని అన్నారు. ప్రసన్న హరికృష్ణ బీసీవాదంతోనే 60 వేల 412 ఓట్లు సాధించాడని అన్నారు. అగ్రకులాలకు చెందిన అంజిరెడ్డి ,నరేందర్ రెడ్డిలు తమ పార్టీల అండ లేకుంటే 5వేల ఓట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలతో రాష్ట్రంలో బీసీల రాజ్యాధికాలానికి పునాదులు పడ్డాయని వెల్లడించారు. రిటైర్డ్ ఐఏఎస్ చిరం జీవులు మాట్లాడుతూ.. బీసీ సంఘాల ఐక్యతతో ఎమ్మెల్సీ గెలుపు సాధ్యమైందని అన్నారు. కొమరయ్య బీసీ వాదంతో ప్రథమ ప్రాధాన్యత ఓట్లతో గెలిచాడు అన్నారు. 2028 నాటికి బీసీలు సీఎం గా రాష్ట్రాన్ని ఏలాలని ఆకాంక్షించారు. బీసీ వాదాన్ని రానున్న రోజుల్లో మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో మాజీ బీసీ కమిషన్ వకులాభరణం కృష్ణ మోహన్, దాసు సురేష్, గుజ్జ సత్యం, చామకూర రాజు, శ్రీనివాస్, విక్రమ్ గౌడ్ ,హరిశంకర్, కె.వి గౌడ్ ,అర్జున్, పద్మావతి, మని మంజరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యూసఫ్‌గూడ బ్రాంచ్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీ చైతన్య యూసఫ్ గూడ బ్రాంచ్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిజికల్ సైన్స్ డిఆర్పి హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లక్ష్మీ కాంత రెడ్డి విచ్చేశారు ప్రిన్సిపాల్ నీలా ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు భౌతిక రసాయన, జీవశాస్త్రం సంబంధించిన అనేక ప్రాజెక్టులు నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ముఖ్య అతిథి విద్యార్థులు యొక్క ప్రాజెక్టు పనితీరుని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి యొక్క ప్రాజెక్ట్ పనితీరును ఎంతో ఉత్సాహంగా తెలిపారు ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల చూపుతున్న ఆసక్తిని చూసి ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ అనిత, ప్రిన్సిపాల్ నీలా అకాడమిక్ డీన్ రమేష్,ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ సరోజ, శిరీష ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వనస్థలిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## ఎం.పి ఈటలను కలిసి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో తీవ్ర సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతు బిజెపి నాయకులు బుధవారం మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని వనస్థలిపురంలో ఓపెన్ ఆడిటోరియం ప్రజా ప్రయోజనాలకు ఉపయోపడే విధంగా అభివృద్ధి చేయాలని, ఏ. టైప్ కాలనీలో ఉన్న పాత సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని అభివృద్ధి పరిచి దానిలో కాలనీల వాసుల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు ఎం.పికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన ఎం.పి ఈటెల రాజేందర్ సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానని హామి ఇచ్చినట్లు ఎం.పి ని కలిసి వినతి పత్రం అందజేసి బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్, కాటం క్రాంతి, బండి రమేష్, అనిల్‌కుమార్‌లు తెలిపారు.

# డాక్టరేట్ అందుకున్న కోరె రమేష్ నాయుడుకు అభినందనల వెల్లువ

## శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు సంజయ్‌కుమార్, మార్కెటింగ్ సిబ్బంది, అభిమానులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసేల్స్ అండ్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్‌లో అద్భుతమైన సేవలు అందించి వాషింగ్‌టన్ డిజిటల్ యూనివర్శిటీ యు.ఎస్.ఎ వారిచే డాక్టరేట్ అందుకున్న వరుణ్ డెవలపర్స్ సి.యం.డి కోరె రమేష్ నాయుడు ను స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తో పాటు పలువురు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. న్యూఢిల్లీలో డాక్టరేట్ అందుకొని వచ్చిన సందర్భంగా వనస్థలిపురంలోని వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు రమేష్ నాయుడుకు శుభాకాంక్షలు



తెలుపుతు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మార్కెటింగ్ రంగంలో నాణ్యతమైన, ఉత్తమమైన సేవలు అందిస్తు ప్రజల మన్ననలు పొందుతున్న రమేష్ నాయుడు సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మకమైన డాక్టరేట్ అందజేయడం సంతోషదాయకమన్నారు. రమేష్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పెమ్మసాని మహేష్ నాయుడు, సంతోష్‌కురుమ, మువ్వల వెంకటరావు, సిహెచ్. శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 25లో సోనాలికా మొత్తం 10,493 ట్రాక్టర్ల అమ్మకాలతో ముందుకు

## దేశీయ ఫిబ్రవరి 25 ట్రాక్టర్ల అమ్మకాలలో అత్యధిక రికార్డును నమోదు చేసింది

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ ఫిబ్రవరి 25లో 10,493 మొత్తం ట్రాక్టర్ల అమ్మకాల అద్భుతమైన ప్రదర్శనతో 25 చివరి దశల్లోకి ప్రవేశించింది. ఉత్తమ ఉత్పత్తి, సేవలను అందించడంలో దాని బలమైన ప్రధాన విలువలను ఉపయోగించుకుంటూ, కంపెనీ 1,13,279 ట్రాక్టర్ల అత్యధిక దేశీయ ఫిబ్రవరి 25 అమ్మకాలను అధిగమించిన పరిశ్రమ పనితీరును కూడా చేరుకుంది. రైతులు నిజంగా అజేయమైన ఫలితాలను, సమృద్ధిగా విజయాన్ని సాధించడానికి ఆవిష్కరణ, బలాన్ని నిర్ధారించడం ద్వారా సోనాలికా భారతదేశ వృద్ధి ప్రయాణానికి చురుకుగా దోహదపడుతుంది. సోనాలికా తన అద్భుతమైన ప్రయాణంలో పాల్గొన్న అన్ని వాటాదారులకు సమగ్ర వృద్ధిని లక్ష్యంగా చేసుకుంటూ రైతుల ఆకాంక్షలను విజయాలుగా మార్చాలని నమ్ముతుంది. రైతులకు



ఉత్పాదకత, స్థిరత్వాన్ని సమిష్టిగా అందించే శక్తివంతమైన, అధునాతన సాంకేతికతతో కూడిన ట్రాక్టర్ల యొక్క ఉత్తమ మిశ్రమాన్ని కంపెనీ నిరంతరం తయారు చేస్తోంది. సాంకేతికతకు అతీతంగా, సోనాలికా స్థిరమైన వృద్ధిని అందించడానికి కట్టుబడి ఉంది, పర్యావరణ అనుకూల పద్ధతులను స్వీకరించడం, గ్రామీణ సమాజాలను ఉద్ధరించే చొరవలను ప్రోత్సహిస్తుంది. అద్భుతమైన పనితీరుపై తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ మిట్టల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25లో 10,493 ట్రాక్టర్ల అద్భుతమైన అమ్మకాలను నమోదు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఇది దేశీయ ౹్రా ఫిబ్రవరి'25 అమ్మకాలలో ఇప్పటివరకు అత్యధికంగా ఉంది. పరిశ్రమ పనితీరును అధిగమించింది. సోనాలికా ఎల్లప్పుడూ మా అధునాతన వ్యవసాయ సాంకేతికతలు భౌగోళిక ప్రాంతాలలో మరియు అనువర్తనాల్లో అత్యుత్తమమైన వాటి కంటే మెరుగ్గా అధిక పంట దిగుబడిని పెంచేలా చూసుకుంటుంది. అన్ని వాటాదారులకు సమగ్ర వృద్ధిని లక్ష్యంగా చేసుకునే మా ప్రధాన విలువలతో, ఆవిష్కరణలు, ఆపలేని వృద్ధితో అభివృద్ధి చెందుతున్న రైతుల కోసం భవిష్యత్తును నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# పనికంటూ వెళ్లిన మహిళ అదృశ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రామ్ కోఠి ప్రాంతంలో ఉంటున్న మహిళ రేణుక (23)పనికంటూ బయటకు వెళ్లి ,రాకపోవడంతో తండ్రి బాలాజీ ముకుందరావు (45) సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ చారి వివరాల ప్రకారం.. మహారాష్ట్ర, నాందేడ్ జిల్లాకు చెందిన బాలాజీ, 15 ఏళ్లుగా సుల్తాన్ బజార్లో పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబంతో ఉంటున్నాడు. తనకు ఉన్న ఐదుగురు ఆడపిల్లలలో పెద్ద కూతురు అయిన రేణుకను, కూలి పని చేసుకునే రాహుల్ (24)కు ఇచ్చి పెళ్లి చేశాడు. ఇద్దరూ రామ్ కోఠి ప్రాంతంలో కలిసి ఉంటూ కూలి పనికి వెళ్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం దంపతులు ఇద్దరు గొడవపడగా భార్యను, భర్త రాహుల్ తండ్రి ఇంట్లో దించి వెళ్ళాడు. మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రామ్ కోఠి లో పనికంటూ వెళ్ళిన రేణుక తిరిగి ఇంటికి రాలేదు. తండ్రి ఈ విషయాన్ని భర్త రాహుల్ కి చెప్పగా.. అందరూ కలిసి రేణుక కోసం వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో తండ్రి, ఆమె భర్తతో కలిసి కూతురు రేణుకను వెతికి పెట్టాలంటూ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని అన్నారు. గుండ్రని ముఖం, చామన చాయ, 5.2 అడుగుల ఎత్తు, పసుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించినట్లు గుర్తులుగా తెలిపారు. హిందీ, మరాఠీ భాషలు మాట్లాడుతుందని అన్నారు. ఈ వివరాల ప్రకారం ఎవరికైనా ఆచూకీ తెలిస్తే స్టేషన్ కు, సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్:ఓ గుర్తు తెలియని వ్యక్తి మరణించిన సంఘటన సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగడ్డలోని హెచ్ఐఎల్ లిమిటెడ్ గేట్ ముందర ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు.అతని కుడి కాలు మోకాలి భాగం లేదు.కుడి చేతిపై త్రిశూలం గుర్తు ఉంది.విషయాన్ని గమనించిన ఓ వ్యక్తి డయల్ 100కు సమాచారం ఇవ్వగా సనత్ నగర్ పోలీసులు అక్కడకు వెళ్ళి చూశారు. 108 సిబ్బందిని పిలిచి పరీక్షలు చేయించగా అతడు మరణించినట్లు ధ్రువీకరణ అయ్యింది.మరణించిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే సనత్ నగర్ పోలీసులకు నేరుగా కానీ,617132, 8712663234 ఫోన్ నెంబర్లలో కానీ సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# రాచకాలువను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అధికారులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మినగర్ కాలనీ నుండి సౌభాగ్యనగర్ తూర్పు విభాగం - బృందావన్‌మెడోస్ వరకు ఇరిగేషన్ అధికారులతో కలిసి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి క్షేత్ర స్థాయిలో రాచకాలువను పరిశీలించారు. ఇట్టి రాచకాలువ గుండా పైప్ లైన్ నిర్మాణం చేపట్టడానికి ఎమ్మెల్యే ప్రణాళిక తాయారు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఇరిగేషన్ అధికారులతో కలిసి ఇట్టి రాచకాలువ గుండా దాదాపు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి క్షేత్ర స్థాయిలో రాచకాలువను పరిశీలించడం జరిగిందని అరవింద్‌రెడ్డి తెలిపారు. పరిశీలించిన వారిలో డిఇఇ శుక్లజా, ఇరిగేషన్ ఎఇ సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు.

# చంపాపేట్ డివిజన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధి చంపాపేట్ చౌరస్తా జంక్షన్ సర్కిల్ లో వాహనాల రద్దీతో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటుందని కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ , డిప్యూటీ కమిషనర్ సేవాలాల్ , ఈ.ఈ కార్తీక్, ట్రాఫిక్ సి.ఐ నర్సింగ్ రావు, ఏ.ఎమ్.హెచ్.ఓ నాగేష్, టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి ప్రతాప్, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ ఏ.ఈ. శ్రీనివాస్, జిహెచ్ఎంసి ఏ.ఈ సురేష్, మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి చంపాపేట్ చౌరస్తాలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి అద్భుతంగా జరగాలని, చంపాపేట్ చౌరస్తా రోడ్డు విస్తరణకు కావాల్సిన చర్యలు చేపట్టాలని

ట్రాఫిక్ నియంత్రణ కోసం చంపాపేట చౌరస్తాలోని బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను రోడ్డు మధ్యలో కుమార్చాలని ఆ ప్రాంత వాసుల కోరిక మేరకు చంపపేట్ డివిజన్ ను అద్భుతంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి స్థానిక వాసులు మరియు అంబేద్కర్ జజ్జివన్ రావు విగ్రహాల జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులతో కలిసి బుధవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. చంపాపేట్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం రోడ్లో వెళ్ళటానికి యూటర్న్ తీసుకోవడానికి వాహనదారులకు పాదచర్లకు అనేక ఇబ్బందుల గురవుతున్నందున విగ్రహాల ను రోడ్డు మధ్యలోకి మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విగ్రహాలను అక్కడి నుండి మార్చనున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతవాసులు ప్రజలు విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు.చంపాపేట్ చౌరస్తా ప్రధాన రహదారి ఇరువైపులా రోడ్డు అటు,ఇటు కరెంట్ స్తంభాలు ఉన్నాయని వాటిని ఒకవైపు పెట్టాలని, నూతనంగా నిర్మిస్తున్న ఫూట్ పాత్ లు ఆక్రమణకు గురికావద్దని అని తెలిపారు.అలాగే నేతాజీ నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులు పర్యవేక్షించారు.చంపపేట్ గాంధీ విగ్రహం నుండి చంపపేట్ చౌరస్తా నందు భూగర్భ డ్రైనేజీ లైన్ 450 డయా రూ.85 లక్షలు పనులకు కొబ్బరికాయ కొట్టి పన్నులు ప్రారంభించారు. చాలా ఏళ్లుగా కాలనీవాసులు బస్తీవాసులు అవస్థలు పడుతున్నారని, వర్షాలు పడటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భూగర్భ డ్రైనేజీ, పనులు కొనసాగింపు వల్ల కాలనీవాసులు వెసులుబాటు ఉంటుందని, మున్ముందు డివిజన్ అభివృద్ధికై తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, డివిజన్ అభివృద్ధి పథంలో ఉండడానికి ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ ఎంతో తోడ్పడుతుందని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, శ్రీనివాస్ నాయుడు, యోగిరాజ్, అనీల్, రంపురం శ్రీనివాస్, అంజి, కళ్యాణ్, బిహారీ ప్రసాద్, బస్తి వాసులు బి.రవీందర్, రాము,యాదగిరి,ఈశ్వర్,జగన్,శంకర్, నరసింహా మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ హింస, వేధింపులు, హత్యలు అత్యాచారాలను ప్రతిఘటిద్దాం

▶▶ మహిళల భద్రతకు డిమాండ్ చేద్దాం ▶▶ మహిళా సాధికారతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రాలు విడుదల చేయాలి ▶▶ చట్ట సభల్లో మహిళలకు జనాభా నిష్పత్తి ప్రకారం సమాన ప్రాతినిథ్యం కల్పించాలి
▶▶ ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అంత ర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతి శీల మహిళా సమూహాలు, ప్రాంతాల వారిగా, సభలు, సమావేశాలు జరపాలని, నిరంతరంగా కొనసాగుతున్న కుటుంబ హింస, వేదింపులు, హత్యలు, అత్యాచారాలు ప్రతిఘటించాలని, మహిళల బద్రతను డిమాండ్ చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు సంబందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రాలు విడుదల చేయాలని ప్రజా ప్రాతినిధ్య చట్టాలను సవరించి, వెంటనే మహిళలకు కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో, స్తానిక సంస్థల్లో జనాభా నిష్పత్తి మేరకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక, కర్షక, సంక్షేమ పథకాలు పకడ్బందిగా అమలు పరచాలని విద్యా, ఆరోగ్య వ్యాపారాలను అరికట్టి సకల జనులకు ప్రాథమిక అవసరాలైన తాగునీరు, వైద్య సౌకర్యాలు అందించాలని సామ్రాజ్యా వాద ప్రయోజిత యుద్దాలను వ్యతిరేకించాలని ఆమె మహిళా లోకాన్ని కోరారు. తక్షణ సమస్యల నుండి ప్రజల దృష్టిమళ్లించే అందాల పోటీల వంటి నిరర్ధక కార్యక్రమాలను నిలువరించాలని మహిళలంతా ముక్త కంఠంతో అకృత్యాలను అన్యాయాలను ఎదర్కోవాలని ఈ సందర్భంగా అనసూయ పిలపునిచ్చారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి : బత్తిన నరసింహ గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు

పెట్టాలని మల్కాజిగిరి గౌడ సంఘ అధ్యక్షు డు బత్తిన నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్ తో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆధ్వ ర్యంలో ఈ నెల 21 న జనగామ పట్టణ కేంద్రంగా చేపట్టనున్న నిరహర దీక్షకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. బుధవారం మల్కాజిగిరిలో గౌడ సంఘ అధ్యక్షులు బత్తిన నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు డా. మోర్ల ఏడుకొండలు గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు అంబాల శ్రీనివాస్ గౌడ్, గౌడ కుల హక్కుల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణాగౌడ్, రమేష్ గౌడ్, గోపాల్ గౌడ్, సుదర్శన్ గౌడ్ తదితరులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గత అసెం బ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేర కు పాపన్న మహారాజ్ పేరు జనగామ జిల్లా కు పెడతామని ఇచ్చిన హామిని విస్మరించిం దని విమర్శించారు. గౌడ కులానికి అన్యా యం చేసే విధంగా నీరా కేఫ్ ను తొలగించ డం కోసం ప్రయత్నం చేయడాన్ని తప్పుపట్టా రు. ఇలాంటి విషయాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి, గౌడ బిడ్డల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని వారు స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే ముందు గా జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టే వర కు ప్రాంతాల వారీగా నిరాహార దీక్షలు చేపడ తామని వారు తెలిపారు. గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదిన చేపట్టబో యే ఈ నిరాహార దీక్షకు మద్దతుగా మల్కా జిగిరి నుండి గౌడ కులసోదరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు

# ఫీవర్ ఆసుపత్రి నూతన బ్లాకులు నివాస స్థలాలకు దూరంగా నిర్మించాలి : నల్లకుంట సంక్షేమ సంఘం



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : నల్లకుంట, ఫీవర్ ఆసుపత్రి లో నిర్మాణం చేపడుతున్న రోగుల నూతన భవనాల ను, జనారణ్యానికి దూరంగా నిర్మించాలని, నివాస గృహలకు ఆసుపత్రి రోగుల వ్యర్థాలు చేరొద్దని నల్లకుంట వాసులు, స్థానిక పార్లమెంట్ సభ్యులు, కేంద్రం మంత్రి, శాసన సభ్యులకు, వైద్య, ఆరోగ్య అధికారులకు ఎన్నో వినతులు ఇచ్చినా స్థానిక ప్రజల భయాందోళలను పట్టించుకోలేదని, కరోనా టైంలో ఫీవర్ ఆసుపత్రి కీ రోగుల తాకిడి ఎక్కువ ఉండే సమయంలో కాలని వాసులము కరోనా భయం తో బిక్కుబిక్కుమని భయ బ్రాంతులతో కాలాన్ని గడిపామని, కాలనికి చేరువగా ఆసుపత్రి భవనాల నిర్మాణం కారణంగా, రాబోయే కాలంలో వొచ్చే వైరస్ ల కారంనంగా వ్యాప్తి చెందే రోగాలను తట్టుకునే పరిస్థితి లేదని, కాలినివాసులు భయాందోళనానికి గురవుతున్నారు. 13 ఎకరాల విస్తరణలో విస్తరించిన ఫీవర్ ఆసుపత్రి కీ, నివాస గృహలకు, ఆసుపత్రి స్థలం ఉన్నందున, కొత్త వార్డులని ఏర్పాటు దూరంగా ఉన్న స్థలం లో ఆసుపత్రి భవనాల నిర్మాణం చెప్పట్టడం వల్ల వొచ్చే నష్టం ఏమీ లేదని. తక్షణమే నిర్మాణాలు పూర్తి అయిన భవనాలు కాకుండా, మిగిలిన ఆసుపత్రి స్థలం లో దూరంగా నిర్మాణాలు చేపట్టాలని నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీవాసులు, ఎమ్మెల్యే కాలేరు, ఎంపీ, కిషన్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, మెడికల్. హెల్త్ మినిస్టర్ కు గతంలో నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్తరుపున వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, మంగళవారం ముఖ్యమంత్రి కీ నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్ వినతి చేసామనివారు వెల్లడించారు. నూతంగా నిర్మిస్తున్న ఫీవర్ ఆసుపత్రి కొత్త వార్డ్ లను నివాస గృహలకు దూరంగా, నాలా వైపు నిర్మాణం చేయాలని కోరారు.

## సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు ఆధ్వర్యంలో బుధవారం లాలాపేట్ పెద్ద ఘుడి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఆశ్రయ హెూమ్ కు నిత్యావసర సరుకులను అందచేశారు. శ్రీరెడ్డిగారి వేమారెడ్డి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు, పిల్లలు, మను మలు డాక్టర్ హేమలత, డాక్టర్ కామేశ్వరరా వు చేతులు మీదుగా సుమారు రూ 5,000 ఖరీదు చేసే కిరాణా సామాను, 26 కిలోల బియ్యం, కందిపప్పు, పెసర పప్పు, శనగ పప్పు, బెల్లం, అలసందలు పోహా, గోధుమ పిండి, పల్లీలు, మిర్చి, నువ్వులు తదితరమై నవి ఆశ్రయ హెూమ్ లో ఉన్న 20 మంది పేద, అనాధ విద్యార్థులకు అందజేశారు. అనంత రం వారు మాట్లాడుతూ..నిరుపేదలకు అండగా ఉంటూ, తమ వంతు సహాయ సహాకారం అందచేయడమే తమ సేవా సంస్థ ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగానే సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థను ఏర్పాటు చేసుకుని గత కొద్ది సంవత్సరాలు గా తమ సొంత డబ్బులతో పాటు పలువు రు దాతలు అందచేసే ఆర్థిక సహాయంతో వివిధ సేవా కార్యక్రమాలను నిరంతరం కొన సాగిస్తున్నట్లు చెప్పారు. సురభి వారధి ఫౌండేషన్ ఇదే రీతిలో భవిష్యత్ లోనూ తమ వంతు సేవలను అందజేస్తుందని చెప్పారు. తాము నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరించే దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డబ్బులను వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలకు ఉపయోగ పడే విధంగా తమ సేవా సంస్థకు ఆర్థిక చేయూత ను అందించాలని కోరారు. దాతలు అంద చేసే ఆర్థిక సహాయం అనాథ పిల్లలకు, వృద్ధా శ్రమాలకు, మానసిక, శారీరక వికలాంగులకు, వైద్యం కోసం సరైన సౌకర్యాలు లేని వారికి, పేద విద్యార్థుల చదువుకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించి పేదలకు సహా యం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్చార్జ్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

యాలాల మేజర్ న్యూస్ ః మండలం కేంద్రం చవిడి దగ్గర వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు ఆభినందయమని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,అన్నారు. యాలాల కేంద్రంలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కాంగ్రెస్ సినియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు రాగిజావా,మజ్జిగ అరటి పండ్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవిలో ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ట్రాక్టర్ ఆయిల్ మార్కెట్లోకి బ్రేక్స్ ఇండియా - రెవియా యుటిటిఓ విడుదల

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ట్రాక్టర్ వెట్ బ్రేక్ సిస్టమ్స్ కోసం ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారు బ్రేక్స్ ఇండియా (టిఎస్ఎఫ్ గ్రూపులో భాగం) రెవియా యుటిటిఓ (యూనివర్సల్ ట్రాక్టర్ ట్రాన్స్మిషన్ ఆయిల్)ని ప్రారంభించి ట్రాక్టర్ ఆయిల్ మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ వ్యూహాత్మక చర్య ద్వారా కంపెనీ ట్రాక్టర్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలపరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.రెవియా యుటిటిఓ ప్రసార వ్యవస్థలు, తడి బ్రేక్‌లు, హైడ్రాలిక్స్, తుది డ్రైవ్‌లలో ఉపయోగానికి అనువైన అధిక-పనితీరు గల కందెన. ఇది మృదువైన, శబ్దంలేని బ్రేక్ కార్యకలాపాలను అందించేందుకు రూపొందించబడిందని బ్రేక్స్ ఇండియా ప్రతినిధి సుజిత్ నాయక్ తెలిపారు. అలాగే, ఈ ఆయిల్ ఏపీఐ జీఎల్4 ప్రమాణాలకు అనుగుణంగా ఉండి, నాణ్యత మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తుందని పేర్కొన్నారు.తీవ్రమైన పరిస్థితుల్లో తుప్పు రక్షణ, స్థిరమైన పనితీరు, బ్రేక్‌లు మరియు ప్రసార వ్యవస్థల దీర్ఘాయువుకు రెవియా యుటిటిఓ సహాయపడుతుందని వివరించారు. ట్రాక్టర్ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చగల నాణ్యమైన, మన్నికైన ఉత్పత్తులను అందించేందుకు తమ బ్రాండ్ వాగ్దానాన్ని బలోపేతం చేస్తున్నామని కంపెనీ తెలిపింది.

## పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా

# పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మార్చి,5వ తేదినుంచి 25వ తేదివరకు జరుగుతున్న ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలను ఏలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ఎంతో పకడ్బందిగా ,ప్రశాంతంగా జరిగేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం నాంపల్లి మండలంలోని విజయనగర్‌కాలనీ జూనియర్ కామర్స్ కళాశాల పరీక్ష కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోనికివెళ్ళె ముందు కలెక్టర్ తన సెల్ ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అందజేశారు. కలెక్టర్‌ను స్వయంగా పోలీసులు తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోవిద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా తాగునీరు,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే లోనికి పంపాలన్నారు. సెల్‌ఫోన్‌తోపాటు ఏలాంటి ఏలక్ట్రానిక్ వస్తువులను లోనికి అనుమతించవద్దని, మహిళలకు,పురుషులకు వేర్వేరుగా తనిఖీ చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలో వాటర్ క్యాన్‌లో పరిశుభ్రమైన తాగునీరును అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, డిపార్టుమెంట్ ఆఫీసర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ సమస్యలపై వినతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ జి. మహాలక్ష్మి రామన్ గౌడ్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి డివిజన్ లో చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్స్, ఇతర అసంపూర్తి పనులను వెంటనే చేపట్టినాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, సందీప్ హితేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## సంత్ సేవాలాల్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃముషీరాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ రోజంతా బిజీగా గడిపారు. చిక్కడపల్లిలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళాదినోత్సవంలో పాల్గొన్నారు. జెమినీకాలనీ దయార్ మార్కెట్, మణెమ్మ బస్తీతో పాటు పలు బస్తీల్లో ఎమ్మెల్యే పర్యటించి స్థానిక సమస్యలను బస్తీవాసులతో అడిగి తెలుసుకున్నారు.సమస్యల సాధనకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ముఠాజయసింహాతోపాటు పలువురు బీఆర్ఎస్‌నేతలు,అధికారులు ఈ బస్తీబాటలో పాల్గొన్నారు.రాంనగర్ డివిజన్ లంబాడి తండాలో సంత్ సేవాలాల్‌జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొన్నారు. ఈ వేడుకలో రాజ్యసభ సభ్యులు-అనిల్‌కమార్ యాదవ్ , డా.కే.లక్ష్మణ్‌కూడా పాల్గొన్నారు.

## 10న జీవీఆర్-నవరత్న మహిళా పురస్కారాల ప్రదానం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న సా.5గం.లకు త్యాగరాయగానసభలో మహిళాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. నవరత్న మహిళాపురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి (రిటైర్డ్ ఐఏఎస్), పి.రామకృష్ణ(రైల్వే),లంక లక్ష్మీనారాయణ(యువకళావాహిని),డా.పులివర్తి కృష్ణమూర్తి ఆధ్యాత్మికవేత్త, సేవారత్న వడ్లకొండ వెంకట్రావు, నిర్మలాప్రభాకార్(తెలుగు విశ్వవిద్యాలయం), రామరాజు లక్ష్మీశ్రీనివాస్(గుంటూరు), డా.ఎల్.జయంతిరెడ్డి(జేజే హాస్పిటల్), జమలాపురం రాధాకృష్ణ(లఘుచిత్రనిర్మాత) -అతిథులుగా హాజరవుతున్నారు. పురస్కార స్వీకర్తలు వీరే-బెజవాడ భువనేశ్వరి -సంగీతం, పింగళి చంద్రిక-బోధనారంగం, మృదుల కడియాల-టీవీనటి,శైలజామిత్ర-సాహిత్యం, గిరిజరేపల్లి -సినిమా, అర్చనగుత్తి-నృత్యం,పాలపర్తి సంధ్యారాణి-సాంస్కృతికరంగం, సుధామచయి -వ్యాఖ్యానం, యం.లలితారాజ్-రంగస్థలం..వీరు పురస్కారాలను అందుకోనున్నారు. అర్చన నృత్యనికేతన్ డైరెక్టర్ నృత్యగురువు అర్చన గుత్తి శిష్యబృందంచే కూడిపూడి నృత్యప్రదర్శన ఉంటుంది. బేబి షేషబట్టార్ ఆరోహి శరణ్య చే నృత్యప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈమేరకు జీవీఆర్ కల్చరల్ పౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే కేపీ

కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 125 గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో దాదాపు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృాఎద్ధి పరచామని అన్నారు. అభివృాఎద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్,



చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సుభాష్ చంద్రబోస్ నగర్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, కాలనీవాసులు సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలి

### బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ తరుచు మురుగునీరు పొంగి రోడ్లపై చేరి ఇబ్బంది కరంగా ఉందని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి తెలిపడంతో స్పందించిన కార్పోరేటర్ విషయాన్ని అధికారులకు తెలిపి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. వెంటనే సిబ్బందిని పిలిపించి నూతన పైప్‌లైన్ తో పాటు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో సమస్యలు ఉత్పన్నమవుతా యని, సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించి కాలనీల వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, జయసింహ, నాయకులు ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృాఎద్ధి నా లక్ష్యమని, అందుకు నిరంతరం శ్రమిస్తూ ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ మహాదేవపురం కమలమ్మ కాలనీలో 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కి కృాఎతజ్ఞతలు తెలిపారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహాదేవపురం కమలమ్మ కాలనీవాసుల కల నెరవేరిందని అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరువున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు, రమణారెడ్డి, శ్రీనివాసరావు, రామచంద్రరెడ్డి, దిలీప్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,



నవీన్ రావ్, కోటేశ్వరరావు, భాస్కర్, కాంతారావు, నారాయణరెడ్డి, విజయ్, రాజిరెడ్డి, రామకృాఎష్ణ, నాగరాజు, సింహాచలం, మల్లేష్, పార్థసారథి, కృాఎష్ణ, మహాదేవపురం కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# స్మార్ట్, శక్తి-సమర్థవంతమైన పరిష్కారాలలో రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే "టెక్ విత్ హార్ట్"ను ప్రారంభించిన క్రాంప్టన్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, వినియోగదారుల ఎలక్ట్రికల్ పరిష్కారాలలో అగ్రగామి, దాని ఉత్పత్తి సమర్పణలలో అధిక శ క్తి సామర్థ్యం, పనితీరు, మన్నికకు దారితీసే అత్యాధునిక ఆవిష్కరణలలో పరిశ్రమలో ప్రముఖ పరివర్తనను కొనసాగిస్తోంది. తద్వారా మొత్తం వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. కంపెనీ దేశీయంగా అభివృద్ధి చేయబడిన, తయారు చేయబడిన వినియోగదారుల కేంద్రీకృత ఉత్పత్తులకు తన నిబద్ధతను బలోపేతం చేస్తూ "టెక్ విత్ హార్ట్" ఆవిష్కరణలను ప్రారంభించింది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్మార్ట్ బాధ్యతాయుతమైన, అధిక పనితీరు గల పరిష్కారాలను రూపొందించాలన్న క్రాంప్టన్ లక్ష్యాన్ని టెక్ విత్ హార్ట్ సూచిస్తుంది. క్రమంగా అధిక శక్తి పొదుపులను నిర్ధారిస్తూ అధిక పనితీరును అందించే అభిమానుల నుండి స్థిరమైన, నమ్మదగిన నీటి ప్రవాహాన్ని అందించే పంపుల వరకు , ప్రతి ఉత్పత్తి వినియోగదారుని హృదయంలో ఉంచుకుని అభివృద్ధి చేయబడుతుంది. ముంబైలోని కొత్త కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల కార్యక్రమంలో కంపెనీ బృందం టెక్ విత్ హార్ట్‌ను ఆవిష్కరించింది. టెక్ విత్ హార్ట్: క్రాంప్టన్ నిజంగా ముఖ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. భారతదేశంలో సౌకర్యం, సౌలభ్యం, ఇంధన సామర్థ్య గృహాలను మెరుగుపరుస్తుంది. వినియోగదారుల కేంద్రీకృ ఆవిష్కరణ: క్రాంప్టన్ యొక్క "టెక్ విత్ హార్ట్" ఆవిష్కరణలు వినియోగదారుల అవసరాలు, ప్రాధాన్యతలపై లోతైన అవగాహనలో పాతుకుపోయాయి. ప్రతి పరిష్కారం వారి జీవితాలను సరళంగా, తెలివిగా మరింత సౌకర్యవంతంగా మార్చడానికి రూపొందించబడింది. వృద్ధి కోసం వ్యూహాత్మక పెట్టుబడులు: 200 మందికిపైగా అంకితమైన ఆర్‌అండ్‌డి సిబ్బంది బృందంతో ఆర్‌అండ్‌డి పెట్టుబడులలో గణనీయమైన పెరుగుదల, మార్కెట్ నాయకత్వం, వృద్ధికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. 'మేడ్ ఇన్ ఇండియా బెల్ట్ ఫర్ ది వ రల్డ్': దేశీయంగా రూపుదిద్దుకొని అభివృద్ధి చేయబడిన, స్థానికంగా మూలం పొందిన ఈ పరిష్కారం, భారతదేశపు సరఫరా గొలుసు సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. తదుపరి తరం సాంకేతికతలు, స్థిరమైన ఆవిష్కరణలపై బలమైన దృష్టితో బ్రాండ్ తన తాజా ఉత్పత్తుల సూట్ ద్వారా ఎలక్ట్రికల్ వినియోగదారుల పరిశ్రమ యొక్క భవిష్యత్ను రూపొందిస్తుంది. ఇంధన-సమర్థవంతమైన ఆవిష్కరణలలో ఫ్యాన్ పరిశ్రమలో అగ్రగామిగా కొనసాగుతున్నారు. క్రాంప్టన్ ప్రతి రెండు సెకన్లకు ఒక ఫ్యాన్ విక్రయిస్తుంది. ఎఫ్‌వై24లో 2కోట్లకు పైగా ఫ్యాన్‌లను విక్రయించింది. కంపెనీ ఈ క్రింది ప్లాట్‌ఫారమ్‌లను ప్రవేశపెట్టింది. న్యూ క్లియన్ ప్లాట్‌ఫారమ్-క్రాంప్టన్ తన అంతర్గత అధునాత బిఎల్‌డిసి ప్లాట్‌ఫారమ్ 'న్యూక్లియస్‌ను' ప్రవేశపెట్టింది. ఇది ఉత్పత్తి పనితీరు, విశ్వసనీయత, సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా రూపొందించబడింది. ఈ ప్లాట్‌ఫారమ్ సమర్థవంతమైన మోటార్, శక్తివంతమైన ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ కనెక్టివిటీని కలిగి ఉంది. వివిధ నిర్వహణ పరిస్థితుల్లో స్థిరమైన పనితీరు నిర్ధారించడానికి ఉత్పత్తులను కఠిన పరీక్షల ద్వారా పరిశీలించారు. పూర్తిగా స్వదేశీ ప్లాట్‌ఫారమ్‌గా ఉండటంతో, ఇది ఉత్పత్తుల శ్రేణిలో విస్తరించదగిన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఎక్స్‌టెక్ ప్లాట్‌ఫారమ్ (క్లాసిక్ నుండి కట్టింగ్ ఎడ్జ్ వరకు) -క్రాంప్టన్, అనేక దశాబ్దాలుగా ఇండక్షన్ ఫ్యాన్ టెక్నాలజీలో అగ్రగామి అధిక శక్తిగల సామర్థ్యం, మన్నికను అందించే ఎక్స్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ను ఆవిష్కరించింది. డిజైన్, అభివృద్ధి, 'మేడ్ ఇన్ ఇండియా' ఈ ప్లాట్‌ఫారమ్ బలమైన స్థానిక సరఫరా గొలుసు నెట్ వర్క్, నిరంతర ఆవిష్కరణలకు నిబద్ధతతో క్రాంప్టన్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది. ఈ నెక్స్ట్-జనరేషన్ ఉత్పత్తులు దేశీయంగా తయారు చేయబడతాయి. వాతావరణ పరిస్థితులలో కఠినంగా పరీక్షించబడతాయి. నివాస, వ్యవ సాయ, సౌర పంపుల విభాగాలలో నాయకత్వాన్ని విస్తరించడం క్రాంప్టన్ నివాస, వ్యవసాయ రంగాలలో నమ్మదగిన నీటి పంపింగ్ పరిష్కారాలను అందిస్తుంది. భారత దేశ నివాస పంపులలో ప్రముఖ బ్రాండ్‌గా, నీటిపారుదల, పట్టణ నీటి పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందనగా కంపెనీ తన అడుగుజాడలను విస్తరిస్తోంది. నివాస, వ్యవసాయ స్టార్-రేటెడ్ పంపులు- క్రాంప్టన్ యొక్క శక్తి-సమర్థవంతమైన పంపుల శ్రేణి విద్యుత్ వినియోగాన్ని పంపుల పోర్ట్‌ఫోలియో ఉంటుంది. ఇవన్నీ సరైన సామర్థ్యం, పనితీరు కోసం రూపొందింబడ్డాయి. ఇంధన-సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి కంపెనీ కట్టుబడి ఉంది. తప్పనిసరి నిబంధనలనుకు ముందు, క్రాంప్టన్ ఇప్పటికే 190+బిఇఇ స్టార్-స్టార్ రేటెడ్ పంపుల పెద్ద పోర్ట్‌ఫోలియోను అందిస్తోంది. సోలార్ పంపులు-సుస్థిరమైన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ క్రాంప్టన్ సోలార్ పంపులను ప్రారంభించింది. తొలి సంవత్సరంలోనే 5,000 యూనిట్లను అదించింది. ఇది రైతులు స్థిరమైన నీటి పరిష్కారాలను పొందడంలో సహాయపడుతోంది. పిఎం-కుసుమ్ పథకం వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో దేశవ్యాప్తంగా సౌరశక్తి స్వీకరణ వేగంగా పెరుగుతుండగా స్థిరమైన పంపింగ్ పరిష్కారాలను అందించడంలో క్రాంప్టన్ ముందంజలో ఉంది. మిస్టర్. ప్రొమీత్ ఘోష్, ఎండి అండ్ సిఇఒ, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఇలా అన్నారు. క్రాంప్టన్‌లో మేము వినియోగదారుల-కేంద్రీకృత ఆవిష్కరణలతో ఎలక్ట్రికల్ ఉత్పత్తుల భవిష్యత్‌ను రూపుదిద్దుతున్నామన్నారు. మా ఉత్పత్తుల మన్నిక సులభమైన మరమ్మతును ప్రధానంగా ఉంచుతూ, సాంకేతికతను పనితీరుతో సమర్థవంతంగా సమ్మిళితం చేసే అధునాతన పరిష్కారాలను అందిస్తున్నామన్నారు. ఇవి ఆధునిక వినియోగదారుల అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందింబడ్డాయి. మా తాజా ఆవిష్కరణలు ఇండక్షన్, బిఎల్ డిసి ఫ్యాన్ టెక్నాలజీలలో అధిక సామర్థ్యాన్ని తీసుకురావడంతో పాటు భవిష్యత్తుకు తగిన స్మార్ట్ పరిష్కారాలను అందిస్తున్నామన్నారు. మా టెక్ విత్ హార్ట్ ఆవిష్కరణలలో భాగంగా ప్రవేశపెట్టిన తదుపరి తరం టెక్నాలజీ ప్లాట్ ఫారమ్‌లు సుస్థిరతను తమ లక్ష్యంగా ఉంచుకున్నాయి."క్రాంప్టన్ గురించి: 85 సంవత్సరాలకు పైగా గొప్ప బ్రాండ్ వారసత్వంతో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ భారతదేశంలో ఫ్యాన్‌లు, నివాస పంపుల




విభాగంలో మార్కెట్ లీడర్‌గా నిలిచింది. సంస్థ అధునాతన వినియోగదారుల అభిరుచులను తీర్చగల వినూత్న ఉత్పత్తుల శ్రేణిని అభివృద్ధి చేయడానికి నిరంతం కృషి చేస్తోంది. వీటిలో అధిక నాణ్యత, అత్యుత్తమ పనితీరు గల ఫ్యాన్‌లు, పంపులు, లైటింగ్ సొల్యూషన్లు, వాటర్ హీటర్లు, ఎయిర్ కూలర్లు, మిక్సర్ గ్రైండర్లు, ఎయిర్ ఫ్రైయర్లు, ఒటిజి, ఎలక్ట్రికల్స్ వంటి చిన్న వంటగది ఉపకరణాలతో పాటు ఐరన్లు, అంతర్నిర్మిత వంటగది ఉపకరణాలు ఉన్నాయి. కంపెనీ వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకొని వారికి ఉత్తమమైన పరిష్కారాలను అందించడమే కాకుండా ఇంధన సామర్థ్యాన్ని పెంచే విధంగా తన బ్రాండ్, ఆవిష్కరణలలో మరింత పెట్టుబడి పెడుతోంది. దేశవ్యాప్తంగా బలమైన డీలర్ నెట్ వర్క్‌ను కలిగి ఉండే ఈ సంస్థ విస్తృత సేవా నెట్ వర్క్ ద్వారా వినియోగదారలకు అమ్మకాల అనంతర సేవలను సమర్థవంతంగా అందిస్తోంది. శక్తి-సమర్థవంతమైన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సంస్థ యొక్క స్థిరమైన అంకితభావం, గణనీయమైన గుర్తింపుకు దారితీసింది. బిఇఇ, విద్యుత్ మంత్రిత్వ శాఖ ద్వారా ఇది మూడు ప్రతిష్ఠాత్మక జాతీయ ఇంధన వినియోగదారుల అవార్డులతో (ఎన్‌ఇసిఎ) సత్కరించింది. 2023లో కంపెనీ స్టోరేజ్ వాటర్ హీటర్ కోసం భారత రాష్ట్రపతి ముర్ము ఇటీవల అవార్డును అందించారు. 2019లో బ్రాండ్ రెండు విభాగాలలో గెలుపొందింది. సీలింగ్ ఫ్యాన్స్, ఎల్‌ఇడి బల్బులు అదనంగా ఇది డెలాయిట్ ప్రైవేట్ ద్వారా 2022లో భారతదేశ ఉత్తమ నిర్వహణ కంపెనీలలో ఒకటిగా గుర్తించబడింది. డన్, బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాచే భారతదేశం యొక్క టాప్ 500 కంపెనీల 2022లో జాబితా చేయబడింది. డబ్ల్యుపిపి, కాంతర్‌లు విడుదల చేసిన 2020కి బ్రాండ్ టాప్ 75 అత్యంత విలువైన భారతీయ బ్రాండ్‌ల జాబితాలో కంపెనీకూడా ఉంది. అంతేకాకుండా కన్స్యూమర్ ఎలక్ట్రికల్ విభాగంలో హెరాల్డ్ గ్లోబల్, బిఎఆర్‌సి ఆసియా ద్వారా క్రాంప్టన్ 2021 దశాబ్దపు బ్రాండ్‌గా కూడా గుర్తించబడింది.

# అరగంటలో ఐఫోన్ రికవరీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఐఫోన్ పోయిన అరగంట వ్యవధిలోనే ట్రేస్ చేసి బాధితులకు అప్పగించిన ఘటన బుధవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో జరిగింది. వివరాల్లోకెళ్తే.. దిల్సుఖ్నగర్ కు చెందిన శశిరేఖ (55) స్టేషన్ పరిధిలోని ఆర్య సమాజ్ కు పూజ నిమిత్తం ఆటోలో వచ్చారు. ఆటో దిగిన తను, ఫోన్ ( 39 ప్రో) ను ఆటోలో మరిచి వెళ్లారు. ఈ విషయం తను ఆటో వెళ్ళాక గుర్తించారు. వెంటనే స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్స్ రవీందర్, వినోద్, షాకిర్ అలీ, కవితలు ఫైండ్ మై డివైస్ యాప్ ద్వారా ఫోను ట్రేస్ చేశారు. ఆటో గోల్నాక పరిధిలో ఉన్నట్లు తెలియడంతో ఆటో డ్రైవర్ ను పిలిపించి ఫోన్ ను రికవరీ చేశారు. వెంటనే బాధితురాలిని స్టేషన్ కు పిలిపించి.. ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాసాచారి చేతుల మీదుగా ఫోన్ ను ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితురాలు శశిరేఖ , ఇన్స్పెక్టర్ ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపి స్వీట్స్ అందజేశారు. అరగంటలోనే తన సెల్ ఫోన్ అప్పగించినందుకు ఆనందంగా ఉందని అధికారులను కొనియాడారు

# బండ్లగూడ పి.ఎస్.రౌడీషటర్‌ను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తప్పించుకుని తిరుగుతున్న బండ్లగూడ పి.ఎస్.కు చెందిన పేరుగాంచిన ఘరానా రౌడీషీటర్‌ను టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ పోలీసులు పట్టుకుని,అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... .చంద్రాయణ్‌గుట్ట బండ్లగూడలోని ఇస్మాయిల్‌నగర్‌కు చెందిన పేరుగాంచిన బండ్లగూడ పి.ఎస్. రౌడీషీటర్ అలీ బిన్ మహమూద్ జబ్రీ(32)మీద 21 క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు,వీటిలో ల్యాండ్ గ్రాబింగ్, ఛీటింగ్,ఫోర్జరీ, బెదిరింపులు,హత్యయత్నం కేసులన్ని హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఇతనిమీద నాన్ బెయిలెబుల్ కేసులుకూడ ఉన్నాయని,పోలీసుల కన్నుగప్పి తప్పించుకుని తిరుగుతున్న పేరుమోసిన రౌడీషీటర్‌ను తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బండ్లగూడ పోలీసులతోకల్సి రౌడీషీటర్‌ను పట్టుకుని, విచారణ నిమిత్తం బండ్లగూడ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి.తెలిపారు. రౌడీషీటర్‌మీద బండ్లగూడ, చంద్రాయణ్‌గుట్ట,కమాటిపురా, పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు అదనపు డి.సి.పి.తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు, ఎస్.ఐ.లు ఎస్.కె. కవిఉద్దీన్,పి. సాయిరాం,ఎం. మధు,పి.సి.లు కె. నయన్‌తోపాటు బండ్లగూడ పోలీసులు పాల్గొన్నారు.

## తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గంజాయి సరఫరాదారుడిని అరెస్టు చేసిన హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. టీమ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. టీమ్,తుకారాంగేట్ పోలీసులుకల్సి నిర్వహించిన దాడిలో గంజాయిని సరఫరా చేస్తున్న ఓ నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి సుమారు 4.5లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని గంఝం జిల్లాకు చెందిన భూషణ్ పలాయ్ జల్సాలకు అలవాటుపడి, సునాయాసంగా డబ్బును సంపాదించేందుకు గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించుకుని,జల్సా జీవితాన్ని గడిపేవాడని డి.సి.పి. తెలిపారు. ఇతను 2007లో హైదరాబాద్ నగరానికి వలసగావచ్చి, ప్రారంభంలో భవన నిర్మాణ ప్రదేశంలో లేబర్‌గా,ఆ తర్వాత జోమాటో డెలివరి బాయ్‌గా పనిచేస్తూ బ్రతుకు జీవనం కొనసాగిస్తుండేవాడన్నారు. ఒడిశా రాష్ట్రంనుంచి రహస్యంగా తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి,వాటిని నగరానికి తీసుకువచ్చి, తనకు తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తుకారాంగేట్ పోలీసులతోకల్సి తమ టీమ్ నిందితుడు స్పెండర్ బైక్‌మీద గంజాయిని తెలిసిన వారికి అమ్ముతుండడంతో వలపన్ని అరెస్టు చేసి,అతనివద్దనుంచి 4.5లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు.

# పద్మావతికి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీమాతా సేవాసంస్థ అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహించింది. ఈ వేడకలో పి.పద్మావతికి లైఫ్‌టైమ్‌అచీవ్ మెంట్ అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్,కాంగ్రెస్‌నేత విజయారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పద్మావతి ప్రస్థానం... పద్మావతి పి.ఖమ్మం స్వస్థలం.ప్రస్తుం హైదరాబాద్‌లోనివాసం.1సంవ్సతరం బేబిగా ఉన్నప్పుడే 99శాతం పోలియో బారిన పడింది పద్మావతి.విద్యార్హత డిగ్రీ. ఆస్ట్రేలియాకు చెందిన రిహాబిలిటేషన్ సెంటర్‌లో బాల్యంలోనే పోలియోకు చికిత్స తీసుకున్నారు.వారి ప్రోత్సాహంతో చదువు ముందుకు సాగింది.బాల్యం నుండే సంగీతం, నటనపై పద్మావతికి ఆసక్తి పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1995లో డా.వంశీరామరాజు వేగ్నేష ఇంటర్నేషినల్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కి వచ్చి ప్రోత్సాహాన్ని పొందారు. కెరీర్ గ్రాఫ్‌ను పెంచుకున్నారు పద్మావతి.నేషనల్ అవార్డు 2009, శ్రీశక్తిపురస్కారం 2010,రాష్ట్రపతి అవార్డు 2011,సర్వశ్రేష్ఠ దివ్యాంగ్ 2012..ఇలా ఎన్నో జాతీయ ,రాష్ట్రీయ పురస్కారాలను అందుకున్నారు పద్మావతి. సేవాకార్యక్రమాలు...పద్మావతి ఇనిస్టిట్యూట్ ఫర్ ది డిసెబుల్డ్ (దివ్యాంగ్) సంస్థను పద్మావతి 1999లో స్థాపించారు. వొకేషినల్ ట్రైనింగ్ ఇచ్చారు దివ్యాంగులకు. కంప్యూటర్, టైలరింగ్,మ్యూజిక్, యాక్టింగ్ డాన్స్‌లో శిక్షణ ఇచ్చారు. అవగాహన తరగతులు, మెడికల్ క్యాంపులు సెమినార్లు, సాంస్కృతిక వేడకలను నిర్వహించారు.11యేళ్ళుగా ప్రతిభ కనబర్చిన దివ్యాంగులకు స్ఫూర్తి అవార్డులను అందజేసారు.తెలంగాణ దివ్యాంగ్ కళాయాత్ర పేరుతో 2019-2020లో తెలంగాణ10జిల్లాల్లో 20కాలేజీలో పర్యటించి దివ్యాంగ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు , అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలపై దాడులు, చిన్నకారణాలతో ఆత్మహత్యలు చేసుకోవడం తదితర సమస్యలపై వాటిన నివారణకు విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.తమ సంస్థలో 52మంది దివ్యాంగులకు నిత్యాన్నదానం నిర్వహించారు.తనకు లైఫ్‌టైమ్‌అచీవ్‌మెంట్ అవార్డు రావడం పట్ల పద్మావతి హర్షం వ్యక్తం చేసారు.

# పోస్టర్ ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మార్చి 9 న జరిగే అఖిలభారత పద్మశాలి సంఘం 17వ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఎనిమిదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు, మాజీ అఖిలభారత పద్మశాలి సంఘం సాంస్కృతిక విభాగం కార్యదర్శి డాక్టర్ చిక్కా దేవదాసు మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. దేశంలో రాష్ట్రంలో పద్మ శాలీ లు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పద్మ శాలీ ల ఉజ్వల భవిష్యత్తుకై ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పద్మ శాలీలు ఐక్యంగా ఉండి ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ బాలరాజ్ టి చంద్రశేఖర్ కే సుదర్శన్ రావు శ్రీకాంత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా ఆసుపత్రి సెమినార్ హాల్‌లో హాస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సెంచరీ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వైద్య సేవలకోసం ఉస్మానియా ఆసుపత్రికి వచ్చే రోగులకు తమ వైద్య బృందంమెరుగైన వైద్య సేవలతోపాటు ఇన్‌స్ఫెక్షన్, నియంత్రణలో పూర్తి స్థాయిలో విజయం సాధించడం ఎంతో అభినందనీయమని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ అన్నారు. బుధవారం ఉస్మానియా ఆసుపత్రి సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన హాస్పిటల్ ఇన్‌స్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ 100వ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలోని పలు విభాగాల్లో రోగులకు ఏలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండ,వ్యాప్తి చెందకుండా,నియంత్రించడం,తగిన నివారణ చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. హై క్వాలిటీతో కూడిన పేషంట్ కేర్ వార్డులు,ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు మొదటగా ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ ఆసుపత్రి వైద్య సిబ్బందికి నిరంతరం ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించి,ఇన్‌ఫెక్షన్‌ల నివారణ కోసం తీసుకోవల్సిన చర్యలపైకూడ తగిన అవగాహనను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రికి చెందిని అన్ని విభాగాల వైద్య ,సిబ్బంది ఎంతో సమిష్టిగా చేసిన కృషి ఫలితంవల్లనే ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్‌ల నివారణ,నియంత్రణలో వంద శాతం తగిన సత్ఫలితాలను సాధించి,ఉస్మానియా ఆసుపత్రికే ఎంతో పేరును తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఫ్రెక్షన్‌ల నివారణ,నియంత్రణలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తూ విజయవంతంగా 100 వ సమావేశంను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్‌ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.డా. మేకల జయకృష్ణ, ఆర్.ఎం.ఓ.లు డా. సిద్ధిఖీ,డా. కవితలతోకల్సి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,వైద్య సిబ్బందికి తినిపించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ చైర్ పర్సన్‌గా మల్టీ డిసిప్లీనరీ కమిటీని నియమించారు. ఈ నూతన కమిటీలో కన్వీనర్‌గా ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.డా. మేకల జయకృష్ణ,కార్యదర్శిగా డా. శంకర్,వేంకటేశ్వరన్,ఆర్.ఎం.ఓ.డా. సిద్ధిఖీ,డా. పద్మజ,మైక్రో బయోలాజీ ఫ్రొ.డా. గీత, సౌమ్యశ్రీ, హేమలత,సునీత,డా. శ్రీనివాస్,డా. శివకుమార్, ఆర్.ఎం.ఓ. డా.కవిత,తదితరులు ప్రతినిధులుగా, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, నర్సులు, అడ్మినిస్ట్రేటివ్ వింగ్‌లోని ఉద్యోగులు కమిటీలో సభ్యులుగా ఉంటారని డా. రాకేష్ సహాయ్ తెలిపారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అగ్నిమాపక భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ గురించి విద్యార్థులకు జీడిమెట్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాల్లో ఫైర్ సేఫ్టీని తప్పనిసరి చేశారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించాలి. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎలా స్పందించాలో కూడా వివరించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఉపయోగించే పరికరాల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, స్కూల్ మేనేజ్మెంట్ వారు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆదరణతో టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ యూనియన్‌గా బలపడింది

### మామిడి సోమయ్య




నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలువునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా మోహన్ బైరాగి, వెంకటాచారి ఎన్నిక




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా మోహన్ బైరాగి, వెంకటాచారిలు నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కళాకారుల సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. కళాకారులందరూ అధ్యక్షకార్యదర్శులుగా మోహన్ బైరాగి, వెంకటాచారిలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. గత 30 ఏళ్లుగా ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ ప్రజా సంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించారని తొటి కళాకారులు గుర్తు చేశారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని శ్రమశక్తి అవార్డు గ్రహిత కామల్ల ఐలయ్య, జెఏసీ నాయకులు, కవి, గాయకుడు నలిగంటి శరత్‌లు కోరుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షకార్యదర్శులుగా మోహన్ బైరాగి, వెంకటాచారిలకు అభినందలను తెలిపారు.

# గీతంలో ఘనంగా ప్రారంభమైన 'గస్టో'

▶▶ లాంఛనంగా ప్రారంభించిన ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత షబ్బీర్ అలీ ▶▶ ఉత్సాహంగా పాల్గొంటున్న పలు కళాశాలల జట్లు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో 'గస్టో-2025' పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా పోటీలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న ఈ ఉత్సాహ భరితమైన క్రీడాతత్వం ,జట్టు కృషి, పోటీ స్ఫూర్తి గీతం చుట్టుపక్కల ఉన్న ఔత్సాహిక క్రీడాకారులందరినీ ఒకచోటకు చేర్చింది. ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత, భారత ఫుట్ బాల్ జట్టు మాజీ కెప్టెన్ షబ్బీర్ అలీ సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలన చేసి, గస్టో-2025 క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు.

తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో,షబ్బీర్ అలీ ,క్రీడల పట్ల గీతం నిబద్ధతపై ప్రశంసలను కురిపించారు. 'నేను గస్టో గురించి చూసినప్పుడు, క్రీడా పోటీల నిర్వహణ కోసం గీతం పలు కమిటీల ను నియమించడం చూసి ఆశ్చర్యపోయాను. ఇన్ని కమిటీలను వేయడం మరెక్కడా చూడలేదు. ఈ పోటీల నిర్వహణ కోసం నిర్వాహకులు తీసుకున్న జాగ్రత్తలు నిజంగా ప్రశంసనీయం.ఈ విశ్వవిద్యాల యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు, వారి కుటుంబాలకే కాకుండా,వారు చదివే విద్యా సంస్థలు,దేశానికి కూడా అవార్డులు తెస్తారని నేను విశ్వసిస్తున్నాను' అని వ్యాఖ్యానించారు. క్రీడలలో తన ప్రయాణం తన జీవితాన్ని తీర్చిదిద్దిందని చెప్పిన అలీ, ఆయా పోటీలలో పాల్గొనే వారందరూ తమ ఉత్తమమైన ప్రతిభను ప్రదర్శించాలని ప్రోత్సహించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పోటీతత్వాలను కొనసాగిస్తూ, గొప్ప విజయాలను అందుకోవాలని షబ్బీర్ అలీ అభిలషించారు.కాగా, ముఖ్య అతిథి షబ్బీర్ అలీని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణ రావు చౌదరి తదితరులు దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు.

షబ్బీర్ అలీ వంటి విశిష్ట అతిథి గస్టో ప్రారంభోత్సవంలో పాల్గొనడం ముదావహమని డీవీవీఎస్ఆర్ వర్మ అన్నారు. మండుతున్న ఎండను కూడా లెక్క చేయకుండా పోటీలలో గెలుపొందాలనే స్ఫూర్తితో గత కొంత కాలంగా క్రీడా మైదానంలో సాధన చేస్తున్న క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, వారు భవిష్యత్తు ఛాంపియన్లుగా విజయం సాధించాలని ఆకాంక్షించారు.గస్టోలో భాగంగా, క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, చెస్, పవర్ లిఫ్టింగ్, బాస్కెట్ బాల్ వంటి ఉత్తేజకరమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు సిద్ధార్థ, ఎంజీఐటీ, ఎంఎల్ఆర్డీ, భవన్స్, లయోలా అకాడమీ, మహీంద్రా, నిక్ మర్, కేఎల్ యూ, వీఎన్ఆర్ వీజేఐఈటీ, గీతం వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని, ఆయా పోటీలలో తమ ప్రతిభను పరీక్షించుకుంటున్నారు. తొలుత, విద్యార్థిని శ్రావ్య ఆలపించిన గణేష







వందనంబీ శరణ్య, మంజూష, తరుణి, గాయత్రి, మాన్వితల మంత్ర ముగ్ధులను చేసే శాస్త్రీయ నృత్యంతో గస్టో ప్రారంభోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. ఉత్సాహం, స్నేహభావం, అవిశ్రాంత దృఢ సంకల్పంతో యువ అథ్లెట్లు తమ ఐక్యత, నైపుణ్యాలను ఆయా క్రీడా పోటీలలో ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం వరకు ఈ టోర్నమెంట్ కొనసాగనున్నది

## పదేళ్లు పాలించి ప్రజా ఆరోగ్య వ్యవస్థ సర్వ నాశనం చేశారు..

కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ డిపిఎచ్ అధికారిని నియమించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్. కె ప్రసన్న



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గత పదేళ్లు పాలించి పాలకులు ప్రజా ఆరోగ్య వ్యవస్థ సర్వ నాశనం చేశారని రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్.కె ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రభుత్వం రెగ్యులర్ డిపిఎచ్ అధికారిని నియమించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను ప్రకటన ద్వారా కోరారు.అప్పటి డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్ (ప్రజారోగ్య సంచాలకులు )గడలా శ్రీనివాస్ రావు ను అడ్డం పెట్టుకొని వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హ చొరవ తీసుకోవాలన్నారు. డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు రెగ్యులర్ పోస్టులో పోస్టింగ్ ఇచ్చారు, మరి ఆలాగే డిఎచ్ఈ కుడా రెగ్యులర్ పోస్ట్ ఇచ్చి కొత్త సంచాలకుడికి బాధ్యతలు అప్పజెప్పాలని సూచించారు. వైద్య విధాన పరిషత్తులో రెగ్యులర్ పోస్ట్ లు వున్నా ఇప్పటికీ కూడా ఇన్చార్జీలు ఎందుకు నియమిస్తున్నారు ? అని ప్రశ్నించారు. డీఎంఈ రెగ్యులర్ పోస్ట్ ఉన్నప్పటికీ ఇవ్వకపోవడంతో.. హై కోర్టుకు వెళ్లి రెగ్యులర్ అధికారిని నియమించాలని తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, పదవిలో కొత్త అధికారికి బాధ్యతలు అప్పజెప్పారనీ ప్రసన్న గుర్తుచేశారు. డిఎంఈ కి మించి ఇంకా ప్రజలతో అత్యంత సంబంధాలు వున్నా ప్రజారోగ్య విషయంలో ప్రభుత్వం ఎందుకు ఇంకా ఈ సమస్యను నానబెడుతోంది ? ఇంచార్జి డిపిఎచ్ లతో ఇప్పటికే రాష్టంలో ప్రజారోగ్య వ్యవస్థ సర్వ నాశనం అయిందన్నారు. ఇప్పటికీ అలంటి వారినే కొనసాగిస్తూ, ఈ వ్యవస్థను నాశనం చేయొద్దు అన్నారు.రెగ్యులర్ డీపీఎచ్ ని నియమించడంతో ..ఈ వ్యవస్థపై ఇటు ప్రజలకు అటు ఉద్యోగులకు నమ్మకం విశ్వాసం ఏర్పడుతోంది. దయచేసి దొంగలకు తావివ్వద్దు స్వయంగా రాష్ట్ర వైద్య- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా, సోమవారం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేయగా..ఎంతమంది డాక్టర్లు డ్యూటీ లకు గైహాజరఅయ్యారో ?తెలిసింది. అక్కడ నర్సింగ్ అధికారులు ఎంత కష్టపడి పని చేస్తున్నా..వారికి విలువ ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఇప్పటికైనా వైద్య విధాన పరిషత్తులో,ప్రజారోగ్యంలో డీపీసి పెట్టి రెగ్యులర్ పోస్టులు పెట్టండి,రెగ్యులర్ అధికారిని నియమించడంతో ఫలితం ఉంటుంది. ఏదైనా తప్పు జరిగితే వాళ్ల మీద యాక్షన్ తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని సూచించారు .సీఎం ఈ విషయంలో లోతుగా అలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కొంతమంది పైరవీకార్లు ప్రభుత్వాన్ని తప్పు పట్టించే యత్నం చేస్తూ.. తప్పుడు సలహాలు ఇస్తున్నారని ఆమె ప్రకటనలో స్పష్టం చేశారు.

## పేదలు జానెడు జాగాలో గుడిసె వేసుకుని నివాసం ఉంటే తప్పేంటి..?

పేదలకో న్యాయం పెద్దలకో న్యాయమా? మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరమ్మ కాలనీ వాసుల ధర్నా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదలు జానెడు జాగాలో గుడిసె వేసుకుని నివాసం ఉంటే తప్పేముందని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలను రోడ్లను ఆక్రమించుకొని పెద్దపెద్ద బిల్డింగ్ లు కట్టుకున్న ధనవంతులకు అండగా ఉండడం కాదని, పేదవాడికి ప్రభుత్వం అండగా నిలవాలని, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం ప్రగల్భాలు పలకడం కాదని ఉన్న ఇళ్లను కూల్చి వేయకుండా ఉంటే అంతే చాలని ఇందిరమ్మ కాలనీ ప్రశ్నించారు. బుధవారం ఇందిరమ్మ కాలనీ వాసులు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేసారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 జరిగిన కూల్చివేతల్లో హైడ్రా, మున్సిపల్ కమిషనర్ కలిసి పేదప్రజల గుడిసెలు మాత్రమే కూలగొట్టి, ధనవంతులు రోడ్డును మొత్తం కబ్జా చేసుకున్న వాళ్ళను ఏ మాత్రం ముట్టుకోకుండా వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎక్కడి న్యాయం అని హైడ్రా, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు.

### 7న పలు కవితారూపాల బొల్లిముంత 'కొత్తసంతకం' ఆవిష్కరణ

ముషీరాబాద్,మేజర్న్యూస్ః శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి బొల్లిముంత వెంకటరమణరావు రచించిన 'కొత్తసంతకం' గ్రంథావిష్కరణ ఈనెల 7న శుక్రవరం సా.6గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహించనున్నారు. ప్రసిద్ధ కవి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి, నేటినిజం బైస దేవదాసు, , బి.దినేష్కుమార్,రచయిత డా.నోరి రాజేశ్వరరావు, గానసభ అధ్యక్షుడు డా.కళావీఎస్ జనార్ధనమూర్తి, అతిథులుగా హాజరవుతున్నారు. మానస ఆర్ట్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచందర్రావు, ఉపాధ్యక్షురాలు డా.లలితవాణి, కార్యదర్శి రఘుశ్రీలు ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ కవితారూపాలను రచయిత బొల్లిముంత ఈ పుస్తకంలో సోసదాహరణంగా వివరించడం విశేషం!

## 'ఇల్లు ఖాళీచేయకుండా..'

ముషీరాబాద్,మేజర్న్యూస్ః మలక్పేట హౌనెం16-11-511/ఎఫ్/11/ఏ శాలివాహన నగర్ మొదటి అంతస్తులోఅద్దెకు ఉన్న పుస్పలేటి శ్రీనివాస్రెడ్డి జూలై 2024నుండి 1మార్చి 2025వరకు రెంట్ ఇవ్వకుండా ,కన్పించకుండా ఇల్లు ఖాళీచేయకుండా వెళ్ళిపోయాడని ఇంటి యజమాని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఆధార్కార్డు, ఫోన్నెంబర్లు ఆధారంగా చిరునామాకా తమ అడ్వకేట్ ద్వారా లీగల్ నోటీస్ పంపినా స్పందనరాలేదని, లెటర్స్ తిరిగి వచ్చాయని అన్నారు. ఈమేరకు మలక్పేట పీఎస్లో కంప్లైయింట్ ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక కార్పొరేటర్, ఇరుగు పొరుగు సమక్షంలో ఇల్లుఖాళీచేసి మరొక గదిలో సామాన్లు భద్రపరచడం జరిగిందని ఆమె తెలిపారు. నెలలోపు సదరు వ్యక్తి శ్రీనివాస్రెడ్డి తన సామాన్లు తీసుకుపోవాలని, లేనిచో తమకు బాధ్యత లేదని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## రోడ్డు యాక్సిడెంట్లో గుర్తు తెలియని మహిళ మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని మహిళను కారు ఢీ కొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృాఎతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ ఫ్లవర్ ప్రారంభం వద్ద ఓ మహిళ రోడ్డు దాటుతుండగా కారు వచ్చి ఢీకొట్టడంతో బలమైన గాయాలై బలమైన గాయాలయి నకరికక్కడే చనిపోయింది. మహిళ వయసు సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చుని, పింక్ కలర్ జాకెట్, గ్రీన్ కలర్ లైన్స్ కలిగిన వైట్ కలర్ చీర ధరించి ఉన్నదట పోలీసులు తెలిపారు. మృాఎతురాలిని గుర్తించిన వ్యక్తులు నాగోల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో రవీందభ్రారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. తదుపరి మాతా సేవా సమితి వారి ఆధ్వర్యంలో మాతా పురస్కార్ అవార్డుతో పి విజయ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

